హైదరాబాద్ వార్త

# ఫోన్లకు కట్టు బానిసలయ్యారు

## సెల్‌ఫోన్‌తో ఎవరి పనిలో వారు బిజీ



హైదరాబాద్ మే 14 ప్రభాతవార్త : మాటలు, మాట్లాడుకోవడాలు లేవు, బంధుమిత్రులు ఇంటికొస్తే పలకరింపులూ లేవు...తలొక దిక్కున సెల్‌ఫోన్‌తో ఎవరి పనిలో వారు బిజీ...ఆ ఫోన్‌లతో సోషల్ మీడియా సముద్రంలో ఈదుతుంటాం. ఏ ఇంటికెళ్లినా ఈ కాలంలో కనిపించే దృశ్యం దాదాపు ఇదే.. ఏదో కాలక్షేపానికి కొద్దిసేపు సోషల్ మీడియాను వాడితే తప్పులేదు కానీ గంటలు కరిగిపోయే స్థాయిలో దానికి కట్టుబానిసలైతే మాత్రం చాలా చాలా ప్రమాదాలు కొనితెచ్చుకోవడమేనని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఉదయం నుంచి రాత్రి పడుకునే సమయాల్లో కూడా ఫోన్‌లలోనే నేటి యువత మునిగి తేలుతున్నారు. టెక్నాలజీ అనేది రెండువైపులా పదునున్న కత్తి అంటారు, ఇదీ చాల పాతకాలపు సామెతే కానీ.. సోషల్ మీడియా ఈ తరానికి ముఖ్యంగా యువతరానికి చేస్తున్న చేటును దృష్టిలో పెట్టుకుంటే దానికి తరచు గుర్తుచేసుకోవడంలో తప్పేమీ లేదు. ఇందుకు తగ్గట్టుగానే ట్విట్టర్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, స్నాప్‌షాట్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల లాభనష్టాల గురించి వివరించే అధ్యయనాలు తరచూ జరుగుతూనే ఉన్నాయి. తాజాగా లీవింగ్ సర్కిల్స్ అనే సంస్థ దేశంలోని 287 జిల్లాల్లో 9 నుంచి 13 ఏళ్ళ వయస్సు గల పిల్లలు గల తల్లితండ్రులతో, అలాగే 13 నుంచి 17 సంవత్సరాల వయస్సున్న బాలబాలికతో ఒక అధ్యయనం నిర్వహించింది. సామాజిక మాధ్యమాల వాడకాన్ని అనుమతించడంపై తల్లిదండ్రుల అభిప్రాయాలు తెలుసుకుంటే సోషల్ మీడియా ఖాతాలను కలిగి ఉండడం దాని వాడకం తీరుతెన్నులపై టీనేజర్లను అడిగి తెలుకునే ప్రయత్నం చేసి కొన్ని భయంకరమైన నిజాలను బయటపెట్టింది. ఈ అధ్యయనంలో పాల్గొన్న 40శాతం మంది తల్లిదండ్రులు తమ పిల్లలు వీడియో గేమ్‌లకు, సామాజిక మాధ్యమాలకు బానిసైనట్లు, ఈ సర్వేలో వెల్లడైన భయంకరమైన సత్యం. కాగా ఇదీ సరికాదని వారు కూడా ఇది సరికాదని అంగీకరించడం కొసమెరుపు. హైస్కూల్‌లో వేరే వయస్సు కూడా లేని పిల్లలకు స్మార్ట్‌ఫోన్‌లు నిత్యం అందుబాటులో ఉన్నాయని 55శాతం మంది తల్లిదండ్రులు అంగీకరించారు. టీనేజర్ల తల్లిదండ్రుల దగ్గరకు వచ్చేసరికి ఈ సంఖ్య 71శాతం ఉంది. విద్యాసంస్థల సెలువులు..ఇతరాత్ర కారణాల వల్లనే తాము పిల్లలకు స్మార్ట్ ఫోన్‌లు కొనివ్వాల్సి వచ్చిందని మెజారిటీ తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. ఫలితంగా పిల్లలు సామాజిక మాధ్యమాలకు పరిచయమయ్యారని,అది కాస్తా వ్యసనంగా మారుతోంది. ఆస్తికరమైన అంశం ఏమిటంటే సామాజిక మాధ్యమాల్లో ఖాతా తెరిచేందుకు కనీస వయస్సు కేవలం 13 ఏళ్ళు మాత్రమే కావడం, దీనికి కనీసం 15 సంవత్సరాలకు పెంచితే సమస్య కొంతవరకైనా తగ్గుతుందని 68 శాతం మంది తల్లిదండ్రులు తమ ఆవేదన చెప్పుకున్నారు. పిల్లలంటేనే వారికి ఎల్లలేని ఆత్మవిశ్వాసం ప్రపంచంలో దేనినైనా అవలీలగా సాధించగలమన్న నమ్మకం కలిగి ఉంటారు. అయితే సామాజిక మాధ్యమాల మితిమీరిన వాడకం కారణంగా వీరిలో ఈ లక్షణాలు క్రమేపి సన్నగిల్లుతోందని, వారు తమని తాము తక్కువ చేసుకుని చూసుకుంటున్నారని, లోకల్ సర్కిల్స్ అధ్యయనం తేల్చింది. ఆ సర్వే మాత్రమే కాదు, ఇప్పటికీ జరిగిన పలు శాస్త్రీయ పరిశోధనలు కూడా ఈ విషయాన్ని తేల్చి చెప్పాయి. ప్రతి చిన్న విషయానికి సోషల్‌మీడియాపై ఆధారపడడం వల్ల పిల్లలతో పాటు పెద్దవారిలోనూ కొన్ని శారీరక, మానసిక మార్పులు చోటుచేసుకుంటున్నాయని ఈ పరిశోధనలు చెబుతున్నాయి. నిద్రలేమి, తీవ్రమైన ఒత్తిడి, ఆందోళన, మనోవ్యాకులత, ప్రతిదానికి చికాకుపడటం వంటివి వీటిలో కొన్నిపైనా పిల్లలు ఏ అంశంపైనా సరైన దృష్టిని కేంద్రీకరించలేని పరిస్థితి ఉంటోంది. లోకల్ సర్కిల్స్ అధ్యయనం ప్రకారం 13 నుంచి 17 మధ్య వయస్కులు రోజుకు మూడు గంటలకంటే ఎక్కువ సమయం సోషల్ మీడియాపై ఖర్చుచేస్తున్నారు. నగరాల్లోనైతే 9 నుంచి 13 మధ్య వయస్కులైన పిల్లలు కూడా ఇదే రకంగా ఉన్నట్లు 49శాతం మంది తల్లిదండ్రులు అంగీకరించారు. సోషల్ మీడియాలో గడిపే సమయం క్రమంగా ఎక్కువవుతుంటే...లైకులు ఎన్ని వచ్చాయి..ఎలాంటి కామెంట్లు వచ్చాయో...అని మామూలు సమయంలోనూ ఆలోచిస్తుంటే..ఫ్రెండ్స్‌తో ముచ్చట్లు తగ్గిపోయినా..ఇతర అలవాట్ల నుంచి దూరంగా తొలగుతున్నా స్మార్ట్‌ఫోన్ లేదా ల్యాప్‌టాప్ అందుబాటులో లేకపోతే తెగ ఆందోళన చెందుతున్నా, చదువులు దెబ్బతింటున్నా...బంధుమిత్రులు, తల్లిదండ్రులు తిడుతున్నా నచ్చచెబుతున్నా మీడియాను వదలకుండా ఉంటే,, పైన చెప్పుకున్న విషయాలన్నీ టీనేజీ వారికి వర్తిస్తున్నాయా అయితే సామాజిక మాధ్యమం ఉచ్చులో చిక్కినట్లేనని నిపుణులు చెబుతున్నారు.






# మండుతున్న ఎండలు

## మరో మూడు రోజులు జాగ్రత్త

హైదరాబాద్, మే 14 ప్రభాతవార్త : మొన్నటి వరకు వర్షాలతో సతమతమైన ప్రజలు.. ఇప్పుడు ఎండలతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. రానున్న మూడు రోజుల పాటు ఎండలు దంచికొట్టనున్నాయి. ఈ మేరకు వాతావరణ శాఖ ప్రకటించింది. ఈనెల 15, 16, 17వ తేదీల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశమున్నట్లు హెచ్చరించింది. ఆదివారం భానుడు ఉగ్రరూపాన్ని ప్రదర్శిస్తున్నాడు. ఉష్ణోగ్రతలు క్రమంగా పెరిగిపోతున్నాయి. సెగలు కక్కుతున్న సూర్యుడి ప్రతాపానికి బయటకు రావాలంటే నగర జనం జంకుతున్నారు.వేడికి గాలిలో తేమ అసాధారణ స్థాయిలోతగ్గి పొడి వాతావరణం ఏర్పడి ఉక్కపోత అధికమవుతోంది. నగర వ్యాప్తంగా ఉదయం పది గంటల నుంచే ఎండ తీవ్రత అధికంగా ఉంటోంది. పగటి వేళల్లో భానుడి తాకిడికి జనం ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. అత్యవసర పనులు ఉంటే తప్ప బయటకు రావడంలేదు. దీంతో పగటి వేళల్లో రహదారులన్ని నిర్మానుష్యంగా దర్శనమిస్తున్నాయి. నగరంలో 40డిగ్రీలకు పైగా గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈసారి వేసవిలో తీవ్ర ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ విభాగం చెబుతోంది. ఎండ తీవ్రత అధికంగా ఉండే సమయంలో వృద్ధులు, చిన్న పిల్లలు బయట తిరగకూడదని వైద్యు లు సూచిస్తున్నారు.

పిల్లలకు వడదెబ్బ తగలడంతో పాటు చర్మవ్యాధులు సంబంధించి అవకాశం ఉందని పేర్కొంటున్నారు. ఒక వేళ తప్పనిసరి పరిస్థితితుల్లో బయటకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తే గొడుగుతో పాటు గ్లూకోజ్ నీళ్లు, నిమ్మరసం, మజ్జిగ, కొబ్బరి నీళ్ల వెంట తీసుకెళ్లాలని సూచిస్తున్నారు.

# పారిపోయిన నిందితుడి కోసం పోలీసులు గాలింపు

యూసుఫ్‌గూడ, మే 14, ప్రభాతవార్త : ఓ చేతిలో కత్తిని గర్భిణి మెడకు పెట్టాడు. మరో చేత్తో వైన్ బాటిల్ పట్టుకుని తీరిగ్గా తాగుతూ.. సుమారు నాలుగు గంటల పాటు ఆమెతో ముచ్చట్లు పెట్టాడు. తనకు ఆర్థిక అవసరాలు ఉన్నాయని.. రూ.20లక్షలు కావాలని చెప్పారు. నగలు ఇవ్వబోతే.. కాదు నగదే కావాలన్నాడు. కదలబోతే కత్తితో ఆమె చేతి మీద గాటు పెట్టడానికీ వెనకాడలేదు.జూబ్లీహిల్స్‌లో నిండు గర్భిణి మెడ మీద కత్తి పెట్టి రూ.10లక్షలు దోపిడీ చేసి పారిపోయిన నిందితుడి తీరు ఇది. అతడిని పట్టుకోవడానికి నగర పోలీసులు మూడు బృందాలుగా విడిపోయి ముమ్మరంగా గాలిస్తున్నారు. రెండు బృందాలు షాద్‌నగర్ ఆ చుట్టుపక్కల ఉన్న గ్రామాల్లో వెతుకుతుండగా.. మరో బృందం షాద్‌నగర్, ఆ చుట్టుపక్కల ఉన్న గ్రామాల్లో వెతుకుతుండగా.. మరో బృందం నగరంలో ఆధారాలు పంపాదించే ప్రయత్నంలో ఉంది. అలాగే అతడి అనుపానులు తెలుసుకునేందుకు పోలీసులు సీసీ కెమరాలను జల్లెడ పడుతున్నారు. బాధిత కుటుంబ సభ్యులను దర్యాప్తు అధికారులు శనివారం మరోసారి ప్రశ్నించారు. ముందుగా దుండగుడు దోపిడీకి రెక్కీ నిర్వహించాడో లేదో తెలుసుకునేందుకు సీసీ కెమరాలను పరిశీలించగా.. అలాంటి ఆధారాలేవీ లభించలేదు. నిందితుడు రోడ్డు నెంబర్ 52లో ఉన్న రాజు ఇంటి గురించి అవగాహన ఉన్నట్టుగానే నడుచుకుంటూ వచ్చి నిచ్చెన సాయంతో లోపలికి ప్రవేశించినట్టు సీసీ కెమెరాల ద్వారా తెలుస్తోంది. దీంతో ఇది బాధిత కుటుంబానికి తెలిసిన వారి పనై ఉంటుందా అని కూడా పోలీసులు అనుమానిస్తున్నారు. సీసీ కెమెరాలో నిందితుడి చిత్రాలను పరిశీలించగా ముఖానికి ముసుగు వేసుకొని ఉన్నాడు. అతడి వేషధారణతో పాత నేరస్థులకు పోలిక కుదరడం లేదు.

**షాపింగ్ చేసి..**

తాను పారిపోవడానికి అవసరమైన క్యాబ్‌ను గర్భిణి చేతే బుక్ చేయించిన దుండగుడు.. ఆ క్యాబ్‌లో షాద్‌నగర్‌కు వెళ్లి, అక్కడే బస్టాప్ చుట్టు పక్కల కాసేపు తచ్చాడినట్టు సీసీ కెమెరాల ద్వారా తెలుస్తోంది.

## భార్యా భర్తల ఘర్షణలో భర్త దారుణ హత్య



**హత్యకు గురైన మనోజ్ చౌహాన్**

జీడిమెట్ల, మే14 ప్రభాతవార్త: భార్యా భర్తల మధ్య జరిగిన ఘర్షణలో భర్త దారుణ హత్యకు గురైన సంఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బీహర్ రాష్ట్రానికి చెందిన మనోజ్ చౌహాన్(35),భార్యలక్ష్మీ చౌహాన్, ఇద్దరు కుమారులతో కలిసి భౌరంపేటలో నివాసం ఉంటూ టైల్స్ కంపెనీలో కూలీ పనులు చేసుకుంటున్నాడు. మనోజ్ చౌహాన్, తనభార్య లక్ష్మీని ప్రేమ వివాహం చేసుకోగా వీరి మధ్య తరచూ గొడవలు పడుతుండేవారు.అయితే శనివారం రాత్రి సమయంలో భార్య ఫోన్ మాట్లాడుతున్న సమయంలో మనోజ్ చౌహాన్‌కు, భార్య లక్ష్మీ చౌహాన్‌కు మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. మరుసటి రోజు ఉదయం టైల్స్ కంపెనీలో పని చేస్తున్న తోటి కూలీలు మనోజ్ చౌహాన్ ఇంటికి వెళ్ళి చూడగా హత్యకు గురై రక్తపుమడుగులో పడి ఉన్నాడు. ఈ విషయాన్ని దుండిగల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## మహిళా మణులకు సోనమ్ మిత్తల్ అవార్డుల ప్రదానం



**అవార్డు గ్రహీతలతో అరుణ బహుగుణ, రీతుషా, శివ్‌కుమార్, ఊర్మిళా తదితర అతిథులు**

నాంపల్లి, మే 14 ప్రభాతవార్త : గత ఎన్నో సంవత్సరాలుగా మహిళలకు ఉచిత విద్య, న్యాయ, వైద్య సహాయం వంటి పలు కార్యక్రమాలను చేపడుతోన్న సోనమ్ మిత్తల్ ఉమెన్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మాతృమూర్తుల దినోత్సవం వేడుకలు, వివిధ రంగాల్లో ప్రతిభావంతులైన మహిళలకు సోనమ్ మిత్తల్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాలు రెడ్‌హిల్స్‌లోని ఎఫ్‌టిసిసిఐలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన పూర్వ ఐసిఎస్ అధికారిణి అరుణ బహుగుణ, ఎఫ్ఐసిసిఐ అధ్యక్షురాలు రీతుషాల చేతులమీదుగా గౌరవ అతిథులు ట్రస్టు ట్రస్టీ శివ్‌కుమార్ మిత్తల్, మేనేజింగ్ ట్రస్టీలు ఊర్మిళా మిత్తల్, అనిరుద్ మిత్తల్ తదితరులతో కలిసి క్రీడాకారిణి శ్రీలత కసినేని, నర్సు నాతి జ్యోతి, సెలూని నిర్వాహకురాలు బిందుప్రియ, మేకప్ ఆర్టిస్ట్ ఇందిర అగర్వాల్, కానిస్టేబుల్ గోరెంక సుమలత, సినీనటి శ్రీలలిత, సర్పంచ్ నోముల రమాదేవి రామ్‌రెడ్డిలకు సోనమ్ మిత్తల్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2023 ప్రదానం చేసి ఘనంగా సన్మానించారు.

## అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేసిన ఎంపి అసదుద్దీన్ ఓవైసీ



చార్మినార్, మే 14 ప్రభాతవార్త : చార్మినార్ నియోజకవర్గం ఘాన్సీ బజార్ డివిజన్ పరిధిలోని పూల్‌బాగ్ బస్తీతో పాటు పలు ప్రాంతాలలో కోటి నలభై నాలుగు లక్షల రూపాయలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆదివారం ఎంఐఎం అధినేత,హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఓవైసీ చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే ముంతాజ్ అహ్మద్ ఖాన్‌తో కలిసి శంకుస్థాపన.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రెహ్మత్ అలీ బేగ్,ఎంఐఎం నాయకులు షాహిల్ అక్బర్‌తో పాటు ఎంఐఎం నాయకులు పాల్గొన్నారు.

## కోరిన కోరికలు తీర్చే దేవుడు హనుమాన్

### సినీనటీ, బీజేపీ నాయకురాలు విజయశాంతి



**హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న బిజేపీ రాష్ట్ర నాయకురాలు విజయశాంతి, బండకార్తికరెడ్డి**

తార్నాక, మే 14 ప్రభాత వార్త: భక్తుల కోరిన కోరికలు తీర్చే మహిమ గల దేవుడు హనుమాన్ అని సినీనటీ, బిజేపీ నాయకురాలు విజయశాంతి పేర్కొన్నారు. బీజేపీ నాయకులు బండ శివారెడ్డి ఆద్వర్యంలో తార్నాక గణేష్ టెంపుల్లో ఏర్పాటు చేసిన హనుమాన్ జయంతి వేడుకలను విజయశాంతి, మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు, మాజీ మేయర్ బండకార్తికచంద్రరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విజయశాంతి, బండ కార్తికరెడ్డి భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. బండ కుటుంబం ఆద్వర్యంలో ప్రతి యేట నిర్వహించే ఈ వేడుకలకు సుమారు మూడు వేలకుపైగా భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ అసెంబ్లీ కన్వీనర్ నాగేశ్వర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శులు కనకట్ల హరి, మల్లికంటి వీరన్న, జిల్లా అధికార ప్రతినిధి శారదా మల్లేష్, పోచయ్య యాదవ్, ప్రభుగుప్త, వినాయక్‌నగర్ కార్పోరేటర్ రాజ్యలక్ష్మి, రాముపర్మ, రమణారెడ్డి, సంపత్, టెంపుల్ సాయితో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఎస్పీరోడ్డు శ్రీవీరహనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు



బేగంపేట, మే 14, ప్రభాతవార్త : హనుమత్ పుట్టిన రోజును పురస్కరించుకొని ఎస్పీరోడ్డు హనుమాన్ ఆలయంలో ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాసశర్మ నేతృత్వంలో ఆలయ ప్రధాన అర్చకులు సీ.బధ్రీనాధాచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు ఫణి తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం గం 5లకు మన్యు సూక్త పూర్వకంగా ఆంజనేయ స్వామికి హవనము తర్వాత పంచామృతంతో అభిషేకం నిర్వహించారు. అలంకారం అయిన తరువాత గం 10లకు ఆంజనేయ స్వామి వారికి 11మంది బ్రాహ్మణులు మరియూ ఉప ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో లక్షతమలపాకుల స్వామి వారికి అర్చన నిర్వహించారు.హనుమాన్ పుట్టిన రోజు సందర్భంగా నిర్వహించిన ఈ పూజలలో భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా శివరామాంజనేయ దేవాలయం విగ్రహప్రతిష్ట కుంభాభిషేక మహోత్సవం



**కబీర్‌నగర్‌లో శ్రీశ్రీశ్రీ శివరామాంజనేయ దేవాలయ విగ్రహ ప్రతిష్ట కుంభాభిషేకంలో పాల్గొన్న శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య ఆస్థాన పీఠాదీశ్వరులు విద్యాశంకర భారతీస్వామి**

యూసుఫ్‌గూడ, మే 14, ప్రభాతవార్త : శ్రీశ్రీశ్రీ శివరామాంజనేయ దేవాలయం విగ్రహప్రతిష్ట కుంభాభిషేక మహోత్సవం కబీర్‌నగర్, మోతీ నగర్ ఎక్స్‌టెన్షన్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. ఐదవ రోజు ఆదివారం ఉదయం నుంచే గణపతి పూజా పున్యాహావచనం, మండప పూజా ప్రధాన దేవత మూల మంత్ర హోమములు, తలశుద్ధి శ్రీ మహాగణపతి, ఆంజనేయ,శివ, లలిత, సుబ్రమాణ్య, కాలభైరవ, నవగ్రహా, యంత్రస్థాపన సుముహుర్తము, విగ్రహ ప్రతిష్టాపన, ప్రతిష్టాంగ హోమములు, విగ్రహన్యాసము, జీవకల, ఆవాహన, ప్రథమపూజ, దృష్టి దేణువు, బలిహరణ, పూర్ణాహుతి, కుంభాభిషేక మహోత్సవం దేవాతామూర్తుల ప్రథమ దర్శనం, ఆశీర్వచనం, వందన హారతి, శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థాన పీఠాదీశ్వరులు శ్రీ విద్యాశంకర భారతి స్వామివారి పూర్వక అనుగ్రహ భాషణం, శ్రీ శివపార్వతుల కల్యాణం, శ్రీ సీతారాముల కల్యాణం అంగరంగా వైభవంగా జరిపించారు. ఐదు రోజుల పాటు జరిగిన శ్రీ విగ్రహ ప్రతిష్ట, కుంభాభిషేక మహోత్సవంలో తండోపతండాలుగా అధికసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందారు. భక్తులకు అన్ని విధాల సౌకర్యంగా ఉండేల దేవాలయ నిర్మాణ కమిటీ ఏర్పాట్లను చేయటం జరిగింది.





**ట్యాంక్‌బండ్ హుసేన్‌సాగర్‌లో వచ్చే నెల జరగబోయే సైలింగ్ పోటీలకు రిహార్సల్స్ చేస్తున్న క్రీడాకారులు**

## నేటి నుంచి మండల స్థాయి సీఎం కప్ క్రీడాపోటీలు

ఘట్‌కేసర్, మే 14, ప్రభాతవార్త: సోమవారం నుంచి సీఎం కప్ క్రీడాపోటీలు జరుగనున్నాయి. ఈమేరకు ఎంపిపి సుదర్శన్‌రెడ్డి చైర్మన్‌గా నియిమితులైన కమిటీ పోటీల నిర్వహణకు సిద్ధమవుతున్నది. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లోని క్రీడామైదానంలో సీఎం కప్ పోటీల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. రోజుకు ఒక క్రీడను నిర్వహించి మండల స్థాయిలో విజేతలను ఎంపిక చేసి జిల్లా స్థాయికి పంపిస్తారని ఎంపిపి తెలిపారు. 15 ఏళ్ల నుంచి 36 ఏళ్ల వయస్సు కల్గిన వారు క్రీడల్లో పాల్గొనడానికి అవకాశం కల్పించారు. ఆదివారం వరకు మండల కార్యాలయంలో క్రీడాకారుల పేర్లను అధికారులు నమోదు చేసుకున్నారు. అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు మహిళలు, పురుషుల విభాగాల్లో ఉంటాయని ఈనెల 15న ఎదులాబాద్‌లోని క్రీడా ప్రాంగణంలో క్రీడలు జరుగుతాయని యువత పాల్గొనాలని ఎంపిపి సుదర్శన్‌రెడ్డి సూచించారు. మండల స్థాయి పోటీల నిర్వహణలో భాగంగా ఏర్పాటు చేసిన కమిటీలో చైర్మన్‌గా ఎంపిపి, సభ్యకన్వీనర్‌గా ఎంపిడిఓ, సభ్యులుగా జడ్పీటీసీ, తహాశీల్దార్, ఎంఇఓ, ఎస్ఐ, మున్సిపల్ కమీషనర్, పీడీలను సభ్యులుగా నియమించారు.

## బేగంపేట విమానాశ్రయానికి

# చేరుకున్న అసోం సిఎం

**విమానాశ్రయం నుంచి హెలికాప్టర్‌లో కరీంనగర్‌కు**

**విమానాశ్రయ ప్రాంగణానికి వచ్చి కార్యకర్తలతో సెల్ఫీలు దిగిన సీఎం**

బేగంపేట మే 14,ప్రభాతవార్త : హనుమాన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్‌లో ఆదివారం నిర్వహించనున్న హిందూ ఏక్తా యాత్రలో పాల్గొనేందుకు అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ఆదివారం మధ్యాహ్నం గం 3.15 నిలకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు.అనంతరం విమానం దిగి విమానాశ్రయ ప్రాంగణంలో వేచిఉన్న బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆయన వారితో సెలీ ్ఫలు దిగి ఉత్సాహంగా గడిపారు.ముఖ్యనేతలతో మాట్లాడిన అనంతరం ఆయన బేగంపేట విమానాశ్రయం నుంచి నేరుగా కరీంనగర్‌లోని స్పోర్ట్స్ స్కూలులో దిగిన అనంతరం అక్కడ నిర్వహించే హిందూ ఏక్తా యాత్రలో పాల్గొననున్నారు.అనంతరం ఆయన రాత్రికి సైబరాబాద్ పరిధిలోని ఓ హోటల్‌లో బస చేసి ఉదయం శంషాబాద్ విమానాశ్రయం నుంచి బయలుదేరి వెళ్లనున్నారు.

# ఆటో డ్రైవర్లు ఎవరికి మద్దతు ఇస్తే ఆ పార్టీకే విజయం తథ్యం

**ఆటోల బ్లాక్ మార్కెటింగ్ అరికట్టడంలో ప్రభుత్వం విఫలం**




**సమావేశంలో మాట్లాడుతున్న అమానుల్లాఖాన్**

సైఫాబాద్, మే 14 ప్రభాతవార్త: గడిచిన ఎన్నికల్లో ఆటో డ్రైవర్లు ఏ పార్టీకి మద్దతు ఇస్తే ఆ పార్టీయే ఘన విజయం సాధించేదని, 9 సంవత్సరాల పాటు టిఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చి మోసపోయామని తెలంగాణ ఆటో డ్రైవర్స్ జెఎసి ఆవేదన వ్యక్తం చేసింది. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చేది లేదని ఇక నుంచి ఆటో డ్రైవర్ల మద్దతు కాంగ్రెస్ పార్టీకేనని, కా ంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆటో డ్రైవర్ల డిమాండ్లను పరిష్కారిస్తుందన్న నమ్మకం తమకు ఉందని, కర్ణాటక రాష్ట్రంలో మాదిరిగానే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని జెఎసి కన్వీనర్ ఎండి అమానుల్లాఖాన్ జోస్యం చెప్పారు. ఆదివారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 'కెసిఆర్ హటావో-ఆటో బ్లాక్ మార్కెటింగ్ సె బచావో', 'అజ్‌కి బార్ తెలం గాణ మే కాంగ్రెస్ సర్కార్' అనే నినాదంతో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకే ఆటో డ్రైవర్లు ప్రచారం చేస్తారని చెప్పారు. నగరంలో ఆటో బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడుతున్న ఫైనాన్షియర్లు పట్ల అసమర్థ ప్రభుత్వం, పోలీసుల మెతకవైఖరి వల్లే ఆటో బ్లాక్ మార్కెటింగ్ జోరుగా కొనసాగుతున్నదని రెండున్నర లక్షల ఖరిదు చేసే ఆటో బ్లాక్ మార్కెటింగ్‌లో ఐదు లక్షలకు అమ్ముతున్నారని ఆరోపించారు. ఆటో ఫైనాన్షియర్ల అగడాలను అరికట్టాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా ఆటో మీటర్ చార్జీలను పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.

## 'పిఎం విశ్వకర్మ కౌశల్ సమ్మాన్ యోజన' పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**విశ్వకర్మ సెల్ కోకన్వీనర్ పడకంటి బ్రహ్మచారి**



హైదరాబాద్, మే 14 ప్రభాతవార్త : ప్రధానమంత్రి నరేంద్రమోడి విశ్వకర్మీయుల సంక్షేమం కోసం నూతనంగా ప్రవేశపెట్టిన పిఎం కౌశల్ సమ్మాన్ యోజన పథకాన్ని రాష్ట్రంలోని విశ్వకర్మీయులు సద్వినియోగం చేసుకోవాలని విశ్వకర్మసెల్ కోకన్వీనర్ పడకంటి బ్రహ్మచారి తెలిపారు. ఈ పథకంపై విశ్వకర్మీయులకు పూర్తి అవగాహన పెంపొందించడానికి ఈనెల 15న పిఎం విశ్వకర్మ కౌశల్ సమ్మాన్ సభ మల్లాపూర్‌లోని వివిఎన్ఆర్ గార్డెన్‌లో ఉదయం 10 గంటలకు విశ్వకర్మ సెల్ కన్వీనర్ పూసాల బ్రహ్మచారి అధ్యక్షతన జరుగుతుందని ఆయన తెలిపారు. అంబర్‌పేటలోని విశ్వకర్మ కమ్యూనిటీహాల్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పడకంటి బ్రహ్మచారి మాట్లాడుతూ విశ్వకర్మీయుల కు ఎంతో ఉపయోగంగా ఉన్న ఈ పథకాన్ని పల్లెపల్లెకు తీసుకెళ్ల డానికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పథకం సంప్రదాయ వృత్తులపై ఆధారపడిన విశ్వ కర్మ వర్గాల వారిని ఎంఎస్ఎంఇ వాల్యూచైన్‌తో అనుబంధానిస్తా రని ఆయన తెలిపారు. దేశ వ్యాప్తంగా ఉన్న శిల్పకళలను నమ్ముకున్న వారి నైపుణ్యాలను పెంపొందించడానికి కేంద్ర ప్రభుత్వం దృష్టి సారిం చిందని ఆయన పేర్కొన్నారు. ఈ సమ్మాన్ యోజన సభకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఈటల రాజేందర్, బిజెపి రాష్ట్ర ఉపాధ్య క్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్, బిసి కమిషన్ జాతీయ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి, ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆలే భాస్కర్‌రాజు, బిజెపి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మము పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని అభివృద్ధిలోకి రావాలని కోరారు. సమ్మాన్ సభ వాల్‌పోస్టర్‌ను బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండది సంజయ్‌కుమార్ ఆవిష్కరించారని తెలిపారు. ఈ సమా వేశంలో చేరాల జలందరాచారి, కొంపోజు గోవర్ధనాచారి, నాంపల్లి సోమచారి, తల్లోజు చెన్నయ్య చారి, పరిపూర్ణచారి, శ్రీరామదాస్ వెంకటరమణచారి, ముత్తోజు ముధచారి, ఆవంచి మురళిచారి, రమణ తదితరులు పాల్గొంటారని పడకంటి బ్రహ్మచారి తెలిపారు.

# వైభవంగా హనుమాన్ జయంతి

**భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు**



పూజలు నిర్వహిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త: వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో హనుమజ్జయంతి వేడుకలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయం నిర్మాణ కమిటీ చైర్మన్ జి.మురళీప్రసాద్, ఈవో మాచర్ల దేవనాథం ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది. ఆలయాన్ని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, టిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహ తదితరులు దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆలయంలో మన్యుసూక్తపూర్వక, పంచామృత, సింధూర అభిషేకం, అర్చన, ఆకుపూజ, వడమాల పూజలు, విశేష పూజలుంటాయని, సాయంత్రం ఊంజల్‌సేవ, డోలోత్సవం మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయం ప్రధాన అర్చకులు బుగ్గాలక్ష్మీపతిశర్మ, పునర్‌నిర్మాణ కమిటీ సభ్యులు డాక్టర్ టి.రామకృష్ణ, రమణ, మురికి గణేష్, పద్మ బాసాని, అర్చకులు కె.కృష్ణమూర్తి, కందాళ వెంకటాద్రి, ఎస్‌బివిఎన్.ఆచార్యులు, శివ, సి.వంశీ పాల్గొన్నారు. ఆర్టీసిక్రాస్‌రోడ్స్ లక్ష్మీగణపతి ఆలయంలో.. ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని శ్రీ లక్ష్మీగణపతి దేవాలయంలో ఉదయం నుంచి భక్తులు పెద్దసంఖ్యలో రావడం కనిపించింది. ఈసందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, సింధూరాభిషేకం, అర్చనాది కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం లక్ష్మీగణపతి స్వామివారికి శతకలశాభిషేకం, సామూహిక సత్యనారాయణ వ్రతాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయం పునర్‌నిర్మాణ కమిటీ చైర్మన్ ముచ్చుకుర్తి ప్రభాకర్, ఈవో లక్ష్మారెడ్డి ఆలయం ప్రధాన అర్చకులు కాశీనాథ్‌శర్మ, కమిటీ సభ్యులు డాక్టర్ ఎన్.వెంకటరమణ, వెంకటగోవిందరావు, రాజాశ్రీనివాస్, హనుమంతరావు, రమణమూర్తి, దశరథ్, హరిత, స్వరూప, అర్చకులు జగన్మోహనాచార్యులు, రామాచార్యులు, బుచ్చమాచార్యులు పాల్గొన్నారు. చిక్కడపల్లి శ్రీవారి ఆలయంలో.. చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలోని హనుమాన్ విగ్రహానికి కూడా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో రావడంతో ఆధ్యాత్మిక వాతావరణం కనిపించింది. ఈ కార్యక్రమంలో ఆలయం వ్యవస్థాపక వంశీయుడు జి.శ్రీనాథ్‌గౌడ్, ఈవో కె.రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. బాగ్‌లింగంపల్లి శ్రీ షిరిడిసాయిబాబా ఆలయంలో.. బాగ్‌లింగంపల్లి శ్రీ షిరిడిసాయిబాబా ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయం వ్యవస్థాపక వైస్‌చైర్మన్ పెదోళ్ల గంగారెడ్డి, ధర్మరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాబాకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఆత్మీయ సమ్మేళనానికి భారీఎత్తున తరలి రావాలి

తిరుమలగిరి, మే 14 ప్రభాతవార్త: బిఆర్ఎస్ పార్టీ కంటోన్మెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి పిలుపుమేరకు చేపట్టిన ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని రంగరవిందర్ గుప్త అన్నారు. ఆదివారం కంటోన్మెంట్ బోర్డు 7వ వార్డు పరిధి అర్టీసిసి కాలనీలోని జయ లక్ష్మి గార్డెన్‌లో జరగనున్న ఆత్మీయ సమ్మేళన కార్యక్రమ వేదికను తెలంగాణ ఉద్యమకారుడు రంగ రవీందర్ గుప్త పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ ఎస్ పార్టీని బలోపేతం చేసేందుకే ఆత్మీయ సమ్మేళనం చేపట్టామని చెప్పారు. సోమవారం జరగనున్న ఆత్మీయ ఎసమ్మేళనానికి వార్డు పరిధిలోని పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా మదర్స్‌డే



మాతృదినోత్సవ వేడుకల్లో కేక్ తినిపిస్తున్న మర్రిరాజశేఖర్ రెడ్డి

అడ్డగుట్ట, మే 14 ప్రభాతవార్త: మాతృదినోత్సవాన్ని పురస్కరించుకొని బోయిన్‌పల్లిలోని బిఆర్ఎస్ క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ నేతలు ముప్పిడి మధుకర్,ప్రవీణ్ యాదవ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మధర్స్‌డే వేడుకలకు మల్కాజిగిరి పార్లమెంట్, కంటోన్మెంట్ అసెంబ్లీ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని మాతృమూర్తులతో కలిసి మదర్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యుడు పాండు యాదవ్, బిఆర్ఎస్ నాయకులు రాజు సింగ్, టింకూ గౌడ్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి సేవా సంస్థల సేవలు స్ఫూర్తివంతం

**ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్**



శివం రోడ్డులో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

హైదరాబాద్, మే 14 ప్రభాతవార్త : శ్రీ సత్యసాయి సేవా సంస్థలు అందిస్తున్న సేవలు స్ఫూర్తివంతమైనవని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. ఆదివారం విద్యానగర్, శివమ్ రోడ్డులోని శివం వద్ద శ్రీసత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీసత్యసాయిసేవా సంస్థ అందిస్తున్న సేవా కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని కోరారు. ఈ సంస్థ సేవా కార్యక్రమాల్లో తనవంతు సహాయసహకాలు అందిస్తానని చెప్పారు. వేసవి చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సిఎం కెసిఆర్ ప్రత్యేక చర్యల ఫలితంగా నగరంలో మంచినీటి సమస్య లేకుండా పోయిందని పేర్కొన్నారు.

## వైభవంగా నల్లపోచమ్మ
# దేవతా విగ్రహ ప్రతిష్టా మహోత్సవం



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఠాకూర్ అమర్‌సింగ్

మెహిదీపట్నం, మే 14, ప్రభాతవార్త : కార్వాన్ కనకదుర్గానగర్‌లో శ్రీ నల్లపోచమ్మ దేవతా విగ్రహ, ధ్వజ స్తంభ ప్రతిష్టా మహోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. వేదపండితుల మంత్రోచ్చరణలు, భక్తజనసందోహం నడుమ అమ్మ వారి విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కనకదుర్గా నగర్ కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. స్థానిక భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకొని చల్లంగా చూడుతల్లి అంటూ వేడుకున్నారు. కార్యక్రమంలో భాగంగా గోపూజ, ధ్వజారోహణం, గణపతిపూజ, స్వస్తి పుణ్యాహ వాచనం, పంచగవ్యప్రాశనం, యాగశాల ప్రవేశము అంకురారోహనం మంటప దేవతా పూజలను నిర్వహించారు. వేడుకల్లో బిజెపి కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఠాకూర్ అమర్‌సింగ్, నియోజకవర్గ కన్వీనర్ ఆకుల గోవర్ధన్‌లు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు ఠాకూర్ అమర్‌సింగ్‌కు శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. ప్రత్యేక పూజల్లో బుగిడి అనూప్‌కుమార్, కోటేష్, భిక్షపతి స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## కర్ణాటక ఎన్నికల ఫలితాలు బిజెపికి చెంపపెట్టు

**సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి పార్టీ జాతీయ అధ్యక్షుడు గొంటి కుమార్‌చౌదరియాదవ్**

సైఫాబాద్, మే 14 ప్రభాతవార్త: కర్ణాటక రాష్ట్ర ఎన్నికల ఫలితాలు బిజెపికి చెంపపెట్టువంటిదని సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి పార్టీ జాతీయ అధ్యక్షుడు గొంటి కుమార్‌చౌదరియాదవ్ చెప్పారు. కర్ణాటక ఎన్నికల్లో బిజెపిని ప్రజలు ఓడించిన తీరు ప్రధాని నరేంద్రమోదీపై ఉన్న వ్యతిరేకతకు అద్దపడుతుందన్నారు. ఎన్నికల్లో ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక స్థానాలు 135 ఇచ్చి ప్రజలు అశీస్సులు అందజేయడం హర్షణీయమన్నారు. తమ పార్టీ ఎన్నికల్లో కర్ణాటక రాష్ట్ర ఇన్‌చార్జీ లక్ష్మణ్‌యాదవ్‌తో కలిసి ప్రచారంలో పాల్గొన్నామని, ప్రజలు కాంగ్రెస్ పార్టీకే ఎక్కువగా మొగ్గు చూపించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. దేశ వ్యాప్తంగా బిజెపి మతసామరస్యాన్ని చెడగొట్టేలా వ్యవహరిస్తున్నదని, ధరలు పెరుగుదల, నిరుద్యోగం, విద్య, వైద్య రంగాలలో కనీస సౌకర్యాలు కల్పించకలేకపోవడం జరిగిందన్నారు. అందుకే ప్రజలు బిజెపిని తిరస్కరించారని కుమార్‌చౌదరియాదవ్ చెప్పారు.

## విద్య ద్వారా ఏదైనా సాధించవచ్చును

**హిమాయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్**



జైస్వాల్‌ను సత్కరించిన మహాలక్ష్మీరామన్‌గౌడ్

హైదరాబాద్, మే 14 ప్రభాతవార్త: విద్య ద్వారా ఏదైనా సాధించవచ్చునని, సాధించలేనిదంటూ ఏది ఉండదని హిమాయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ చెప్పారు. విద్య కేవలం ఉపాధి, ఉద్యోగం కోసమే కాదని జీవితంలో అనేక విజయాలు సాధించడానికి, సంఘటనలు ఎదుర్కొనటానికి, ప్రపంచంలోని విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవచ్చునని తద్వారా సమాజానికి విశేషమైన సేవలు అందించవచ్చునని ఆమె తెలిపారు. కార్యకర్తల చెంతకు కార్పోరేటర్ అనే కార్యక్రమంలో భాగంగా ఆదివారం హిమాయత్‌నగర్‌లోని బూత్ నెంబరు 19లో ఉన్న కార్యకర్తలను ఆమె కలిశారు. ఈ సందర్భంలో చిన్న వయసులోనే నన్నయ్య విశ్వవిద్యాలం నుంచి డాక్టరేట్ సాదించిన అంతర్జాతీయ టేబుల్ టెన్నీస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్‌ను కలిశారు. ఆమెను కార్పొరేటర్ ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకుడు రామన్‌గౌడ్, నగర నాయకులు నర్సింగ్‌గౌడ్, జైస్వాల్, సత్యనారాయణలాల్, మల్లేష్, భాను, ప్రకాష్, బిందియా, పద్మజ, వేణుగోపాల్‌యాదవ్, రాజుగౌడ్, అనిల్ నైనా జైస్వాల్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ముగిసిన చిక్కడపల్లి వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు

చిక్కడపల్లి, మే 14 ప్రభాతవార్త: చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామివారి శృంగార డోలోత్సవం నేత్రపర్వంగా నిర్వహించారు. పాంచరాత్రాగ శాస్త్రోక్తంగా ఉత్సవాలను ఆలయం వ్యవస్థాపక వంశీయులు స్వర్గీయ గుడిదేవుని రాజేంద్రనాథ్‌గౌడ్ కుమారుడు, ఆలయం వంశీయుకులు గుడిదేవుని శ్రీనాథ్‌గౌడ్-కీర్తి దంపతులు, ఈవో కె.రామాంజనేయుల సమక్షంలో విష్వక్సేన పూజ, రక్షాబంధనము, అంకురార్పణ, అగ్ని ప్రతిష్ట, మహానివేదన, మంత్రపుష్పం వంటి కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఘటాభిషేక కార్యక్రమం 81 కలశాలతో జరిగింది. అభిషేకం చేయించుకున్న వారికి స్వామివారి వెండిపూత ఘటాభిషేక అష్టలక్ష్మి కలశాలను ఇచ్చారు. మహానివేదన, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగం పూర్తి అయిన అనంతరం స్వామివారి శృంగార డోలోత్సవం జరిగింది. బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న వేదపండితులకు, అర్చకస్వాములకు సన్మాన కార్యక్రమం జరిగింది. బ్రహ్మోత్సవాలు ఈ కార్యక్రమంతో సమాప్తమయ్యాయి.

## బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి కెసిఆర్ కృషి



గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ నందకిషోర్‌వ్యాస్‌ను శాలువ కప్పి సన్మానిస్తున్న మహిళా అధ్యక్షులుగా శీలం సర్వసతి

గోషామహల్,మే14ప్ర భాతవార్త: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ బడుగు బలహీనవర్గాల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నట్లు గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ నందకిషోర్‌వ్యాస్ (బిలాల్)అన్నారు.నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నందకిషోర్‌వ్యాస్‌ను మహిళ అధ్యక్షురాలు శీలంసర్వసతి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అన్ని వర్గాల సంక్షేమానికి, అభివృద్ధికి అనేక కార్యక్రమాలను చేపడుతున్నట్లు వివరించారు. ఈకార్యక్రమంలో బేగంబజార్ డివిజన్ బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ పూజవ్యాస్, బిఆర్ఎస్ మహిళా నాయకురాలు అనిత,సంతోషి,లావణ్య,రేణుక,మాధవి తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ అభివృద్ధికోసం నాన్న సాయన్న ఎంతో కృషి చేశారు

బేగంపేట మే 14,ప్రభాతవార్త : కంటోన్మెంట్ నియోజకవర్గం అభివృద్ధిలో తమ తండ్రి దివంగత కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న ఎంతో కృషి చేసారని,ఆయన కుమార్తెలు లాస్యనందిత,నివేదితలు అన్నారు.ఆదివారం రసూల్‌పురా సిల్వర్ కాంపౌండ్ వార్డు2లో వారు తాగునీటి పైప్‌లైన్ పనులను ప్రారంభించారు. ముందుగా వారు తమ తండ్రి దివంగత సాయన్న విగ్రహానికి పాలాభిషేకం చేసి దండ వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయన్న అంటే కంటోన్మెంట్ నియోజకవర్గం ప్రజలు కూడా ఎంతో ప్రేమాభిమానాలు చూపించే వారని,ఆయన వారసురాళ్లగా ప్రజలకోసం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని,ఏ సమస్య వచ్చినా తాము ముందుండి పరిష్కారానికి కృషి చేస్తామని వారు ప్రజలకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బాలరాజు, నరేష్,రఫిక్, అజీమ్, తోఫిక్, యాదన్న, సాగర్,నిసార్,రామ్ శంకర్,బాపు,గోపి, రాజు,అహ్మద్ కిషోర్,సాబేర్,జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## మహంకాళి రామాలయ అభివృద్ధికి కృషి
**ఎమ్మెల్యే భేతిసుభాష్‌రెడ్డి**

తార్నాక, మే 14 ప్రభాతవార్త: హబ్సిగూడ లోని కాకతీయనగర్‌లో గల శ్రీమహంకాళి రామాలయ దేవస్థానంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆలయ కార్యాలయం, పాకశాలను ఉప్పల్ ఎమ్మెల్యే భేతిసుభాష్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. దేవస్థాన చైర్మన్ గాయం శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ ఈవో భాగ్యలక్ష్మి పాలక మండలి సభ్యులు సిహెచ్ లక్ష్మినారాయణ, ప్రతాప్‌రెడ్డి, మనోహర్, పూర్ణచందర్, రమాదేవి సభ్యుల సమక్షంలో ప్రారంభించారు. హనుమాన్ జయంతి వేడుకలను పురస్కరించుకొని అర్చకులు గట్టు శ్రీనివాసాచారి ఆధ్వర్యంలో ఉదయం అభిషేకంతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం ఆయా కార్యక్రమాలను గాయం శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు అయినవోలు మల్లికార్జున్ శాస్త్రీ, క్లర్కు శ్రీనివాసాచారి, సిబ్బంది ఓదేలు సమ్మక్కతో పాటు పలువురు కాలనీప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## ఏక్తా యాత్రకు తరలివెళ్లిన బిజెపి నాయకులు

గన్‌ఫౌండ్రి, మే14ప్రభాతవార్త: బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం హన్‌మాన్ జయంతిని పురస్కరించుకుని హిందు ఏక్తా యాత్రకు పెద్ద ఎత్తున్న బిజెపి నాయకులు,కార్పొరేటర్లు తరలివెళ్లారు.హిందు ఏక్తా యాత్రకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన అస్సాం ముఖ్యమంత్రి హిమంత్‌బిశ్వ శర్మకు తమిళనాడు బిజెపి ఇన్‌చార్జ్ పి.సుధాకర్‌రెడ్డి, తెలంగాణ బిజెపి జనరల్ సెక్రటరీ జి.ప్రేమేందర్‌రెడ్డి, జాంబాగ్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్ బొకె అందచేశారు.

## ఘనంగా హనుమాన్ జయంతి



ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

మూసాపేట, మే 14, ప్రభాతవార్త : 124 డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండలో గల శ్రీ అభయ ఆంజేయ స్వామి ఆలయంలో ఆదివారం ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ హాజరై స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నోళ్ళ శ్రీనివాస్, అర్వరవి, కటిక రవి పాల్గొన్నారు.

## నడిరోడ్డుపై కారు దగ్ధం

అడ్డగుట్ట,మే 14 ప్రభాతవార్త: సికింద్రాబాద్ రైల్ నిలయం ముందు నుంచి వెళ్తున్న ఓ కారులో అకస్మాత్తుగా మంటల చెలరేగాయి. చూస్తుండగానే కారులో మంటలు వ్యాపించాయి. అప్రమత్తమైన కారుయజమాని కిరణ్ బయటకు వచ్చి తప్పించుకున్నాడు. కారు ఇంజన్‌లో వేడి తాకిడికి మంటలు చెలరేగడంతో వాహన దారులు భయాం దోళను గురైయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలనుఅర్పారు. అప్పటికే కారు కాలిబూడిదైందని పోలీసులు తెలిపారు. ఈ కేసును గోపాలపురం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## అభినందన సత్కారం

చిక్కడపల్లి, మే 14 ప్రభాతవార్త: ఫాస్ ఫిలిం సొసైటీ సిల్వర్ జుబిలీ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. సొసైటీ అధినేత, సంస్కృతిరత్న డాక్టర్ కె.ధర్మారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంఘసేవకురాలు, ఫాస్ ముంబై కార్యక్రమాల చైర్‌పర్సన్ పి.లక్ష్మి మణిమోహన్‌రావును సత్కరించి అభినందించారు. ప్రముఖ సినీనటుడు సుమన్ ముఖ్యఅతిథిగా హాజరై సత్కరించారు. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న అవార్డుగ్రహీతలు, సినీనటీమణులు రోజారమణి, దివ్యభారతి, మాళవిక సమక్షంలో సత్కరించారు.

# దోపిడీ కుల పార్టీలను ఓడించకపోతే దళిత జాతికి బానిసత్వం తప్పదు

**డిబిపి జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ హెచ్చరిక**



సమావేశంలో మాట్లాడుతున్న వడ్లమూరి కృష్ణస్వరూప్

సైఫాబాద్, మే 14 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో దోపిడీ కులాల రాజకీయ పార్టీలను ఓడించకపోతే నిమ్న జాతులకు సామాజిక బానిసత్వం తప్పదని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ హెచ్చరించారు. రాష్ట్రంలో అధునిక నియంతృత్వ సిఎం కెసిఆర్ దోపిడీల అప్రజాస్వామిక అరాచక రాజ్యం కొనసాగుతున్నదని ఆరోపించారు. ఆదివారం హిమాయత్‌నగర్‌లో పార్టీ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ బిజెపి, కాంగ్రెస్ పార్టీలతో కుమ్మకై అంతర్గతంగా మేజార్టి దళిత బహుజన జాతులను సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అణిచివేస్తున్నాయని, ఈ దోపిడీ కులాల పార్టీల నాయకత్వం నుంచి దళిత జాతికి అన్యాయం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు వ్యతిరేకంగా ఓటు వేయాలని రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ అశయాల సాధన కోసం తమ దళిత బహుజన పార్టీ రాజకీయ పోరాటం చేస్తున్నదని తమ పార్టీ అభ్యర్థులకే ఓట్లు వేసి చట్ట సభలకు పంపాలని ఆయన పిలుపునిచ్చారు. కర్ణాటక రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక, క్రిమినల్ మాఫియా పాలనపైన ప్రజలు పెద్ద ఎత్తున తిరుగుబాటు చేశారని సెక్యులర్ ప్రజాస్వామ్య పార్టీలను ఆదరించారని, కాంగ్రెస్‌లో ప్రజాస్వామ్యం ఉంది కాని తెలంగాణ కాంగ్రెస్‌లో కుల దురహంకార ఉన్మాదులు ఉన్నారని ఆరోపించారు. అలాగే అంబేద్కర్ ఆలోచన వ్యతిరేకులు, కుల ఆదిపత్య శక్తులు ఉన్నాయని ధ్వజమెత్తారు. వచ్చే ఎన్నికల్లో దళిత బహుజన పార్టీ అన్ని అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలకు పోటి చేస్తుందన్నారు. బిఎస్‌పి అధినేత మాయావతి నేతృత్వంలోని ఈ పార్టీ మనువాదులైన ఆర్ఎస్ఎస్, బిజెపి ఏజెంట్‌అని, అంబేద్కర్ భావజాలానికి బిఎస్‌పి వ్యతిరేకంగా ఉందని అగ్రకుల భూస్వామ్య వర్గ రాజకీయ కార్పోరేట్ వ్యాపార వర్గమన్నారు. బిఎస్‌పి పట్ల తెలంగాణలోని దళిత జాతి అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ నెల 17న ఢిల్లీలో పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశం జరుగుతుందని, ఆ సమావేశంలో తీసుకున్న కార్యాచరణను అమలు పరచడానికి రాష్ట్ర ప్రతినిధి బృందం సిద్దంగా ఉండాలని వడ్లమూరి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు డా.వి.ఎల్.రాజు, బీరం సతీష్‌కుమార్, సిలివేరి వసంతరావు, ఇటికాల గణేష్ దేవునూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని ప్రజలు అన్ని వేళల ఆదరిస్తారు



ఎస్పీఆర్‌హిల్స్ చౌరస్తాలో జరిగిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న కంటెస్టెడ్ కార్పొరేటర్ భవానిశంకర్

యూసుఫ్‌గూడ, మే 14, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీని ప్రజలు అన్ని వేళల ఆదరిస్తారని పార్టీని నమ్ముకున్న నాయకులు, కార్యకర్తలకు పార్టీ అండగా నిలుస్తుందని రహమత్‌నగర్ కంటెస్టెడ్ కార్పొరేటర్ భవానిశంకర్ అన్నారు. ఆదివారం రహమత్‌నగర్ ఎస్పీఆర్ హిల్స్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన డివిజన్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటకలో ప్రజలు మార్పు కోరుకుని కాంగ్రెస్ పార్టీని అధిక మెజారిటీతో గెలిపించి పట్టంకట్టారని అదేపరిస్థితి రాబోయే రోజుల్లో తెలంగాణలోనూ జరుగుతుందన్నారు. జుబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఎక్కడ చూసినా సమస్యలు అధికంగా ఉన్నాయని గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు చేపట్టిన అభివృద్ధి పనులేతప్పా ప్రస్తుతం బీఆర్ఎస్‌నాయకులు మాయమాటలతో ప్రజలను మబ్బపెడుతున్నారని ప్రజలు అన్ని గమనిస్తున్నారన్నారు. ప్రజా సమస్యలపై పోరాడేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్ని వేళ అండగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో జేపీ జ్ఞానేశ్వర్, గ్యారా నాగరాజు, వినోద్ గౌడ్, కేశవులు, యాదయ్య, ఆండాలు, రాములు, రాంబాబు, దేవేందర్, బాబు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి సాధ్యం

**రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి శైలేందర్**



చార్మినార్ వద్ద కాంగ్రెస్ నాయకులు సంబురాలు నిర్వహించుకుంటున్న దృశ్యం

చార్మినార్, మే 14 ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి శైలేందర్ అన్నారు.కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బిజెపిని ఓడించి అధికారంలోకి వచ్చిన సందర్భంగా చార్మినార్ వద్ద పాతబస్తీకి చెందిన కాంగ్రెస్ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి శైలేందర్ మాట్లాడుతూ కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు మంచి తీర్పు ఇచ్చారని తెలిపారు.కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే రానున్న ఎన్నికల్లో తెలంగాణలో కూడ పునరావృతం కానున్నాయని ఆయన తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు హాజీబుల్లా తదితరులు పాల్గొన్నారు.

## ఇతర పార్టీ శ్రేణులు అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారు : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



పార్టీలో చేరిన కార్యకర్తలతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

మూసాపేట, మే 14, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కెటిఆర్‌ల నేతృత్వంలో చేపడుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీ శ్రేణులు బిఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. ఆదివారం కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర డివిజన్ ఇందిరా నగర్‌కు చెందిన వందమంది బిజెపి, కాంగ్రెస్ పార్టీకి చెందిన యువత ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూకట్‌పల్లి నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని అభివృద్ధి ముఖ్యమంత్రి కెసిఆర్ చేశారని అన్నారు. అందుకు నిదర్శనం బాలానగర్ ఫ్లైఓవర్, అండర్ పాస్ బ్రిడ్జీలు, మంచినీటి సౌకర్యం ఇలా చెప్పుకుంటే అనేకం ఉన్నాయని అన్నారు.

## నెహ్రూ జూలాజికల్ పార్కులో పర్యావరణం పరిరక్షణపై అవగాహన

చార్మినార్,మే 14 ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని జూ పార్కు క్యూరేటర్ ప్రశాంత్ బాజీరావు పాటిల్ అన్నారు.కేంద్ర పర్యావరణ శాఖ ఆదేశాలు మేరకు ఆదివారం జూపార్కులో పాఠశాలల విద్యార్థులకు పర్యా వరణ పరిరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇండ్ల ముందు చెట్లను నాటాలని తెలిపారు.ప్లాస్టిక్ కవర్లు,ప్లాస్టిక్ వస్తువులను ఉపయోగించటం వల్ల కలిగే నష్టాలు గురించి ఆయన వివరించారు.ట్రైబల్ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో జూపార్కును తిలకించటానికి వచ్చిన 350 మంది విద్యార్థులకు పాములు, పక్షులు గురించి అవగాహణ కల్పించారు.విద్యార్థులు జూపార్కు ను పరిశుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో జూపార్కు డిప్యూటీ క్యూరేటర్ నాగమణి, అసిస్టెంట్ క్యూరేటర్లు శ్రీదేవి,అక్షణ్,జూ పార్కు బయాలజిస్ట్ లక్ష్మ నారాయణ, జంతువుల ప్రాజెక్ట్ సైంటిస్ట్ హుస్సేన్,పిఆర్ఓ హనీఫ్‌లు పాల్గొన్నారు.

## హనుమంతున్ని పూజిస్తే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయి: జంపన ప్రతాప్



1వ వార్డుపెద్దతోకట్ట దాసాంజనేయ ఆలయంలో పూజలు చేస్తున్న జంపనప్రతాప్ తదితరులు

కంటోన్మెంట్, మే 14 ప్రభాతవార్త: భక్తిశ్రద్దలతో హన్‌మంతున్ని పూజిస్తే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడుజంపనప్రతాప్ తెలిపారు. హన్‌మాన్ జయంతిని పురస్కరించుకొని ఆదివారం కంటోన్మెంట్ 1వ వార్డు పెద్దతో కట్టలోని దాసాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. హన్‌మాన్ దీక్ష చేపట్టిన భక్తులు హన్‌మాన్ కృపకు పాత్రులౌతారన్నారు. ఈ కార్యక్రమంలో వి.ఆర్. ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ నంద కిషోర్, ఆలయ అర్చకులు కర్ణాకర్ శర్మ, ఎసంతోష్, జంపన మనుమలు రిషిత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి : లాస్య నందిత



6వ వార్డు అంబేద్కర్ నగర్‌లో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న లాస్య నందిత

కంటోన్మెంట్, మే 14 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయడంతో పాటు తమ తండ్రి దివంగత ఎమ్మెల్యే సాయన్న ఆలోచన విధానంలో ముందుకు సాగుతున్నామని మాజీ కార్పోరేటర్ లాస్య నందిత తెలిపారు. అదివారం కంటోన్మెంట్ 6వ వార్డు అంబేద్కర్ నగర్‌లో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మా జీ బోర్డు సభ్యుడు పాండు యాదవ్, బిఆర్ఎస్ నాయకులు పనస సంతోష్, నాగినేని సరిత తదితరులు పాల్గొన్నారు.

## సీతారామచంద్ర స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి



ఆంజనేయస్వామికి పూజ చేస్తున్న కొలన్ శ్రీనివాస్‌రెడ్డి

నిజాంపేట్, మే14 ప్రభాతవార్త: హనుమాన్ జయంతిని పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ సీతారామచంద్ర ఆలయంలో ఆదివారం హనుమాన్ జయంతి వేడుకలను ఆలయ ధర్మకర్త,చైర్మన్ కొలన్ శ్రీనివాసరెడ్డి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలోని దాసాంజనేయ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు సంఖ్యలో పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించేందుకు కృషి



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముంతాజ్‌అహ్మద్‌ఖాన్, కార్పొరేటర్ సున్నంరాజ్‌మోహన్‌లు

అఫ్జల్‌గంజ్,మే 14ప్రభాతవార్త: కుల మతాలకు అతీతకంగా పురానాపూల్ డివిజన్‌లో అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని చార్మినార్ నియోజకవర్గం మజ్లీస్ శాసనసభ్యులు ముంతాజ్ అహ్మద్‌ఖాన్ అన్నారు.డివిజన్ పరిధిలో స్థానిక కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్‌తో కలిసి అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు.ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకుగాను తన వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు. కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ఎమ్మెల్యే ముంతాజ్‌ఖాన్,ఎంపి అసదుద్దీన్ ఒవైసీ సహకారంతో అనేక అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలో మజ్లీస్ నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మేరు కులస్తులకు రాజకీయ గుర్తింపు ఇవ్వాలి



టికాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మనోహర్‌రావు ఠాగూర్‌ను కలిసిన మేరు యువజన సంఘం అధ్యక్షులు పోల్కం శ్రీనివాస్‌మేరు

అఫ్జల్‌గంజ్, మే14 ప్రభాతవార్త: కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన సందర్బంగా టి కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మనోహర్‌రావు ఠాగూర్‌ను తెలంగాణ మేరు యువజన సంఘం అధ్యక్షులు పోల్కం శ్రీనివాస్ మేరు గాంధీభవన్‌లో కలిశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మేరు కులస్దులకు రాజకీయ గుర్తింపు ఇవ్వాలన్నారు.

## ప్రజలందరికి ఆయురారోగ్యాలు, సుఖ, సంతోషాలు కలగాలి



ఆలయం ప్రాంగణంలో భక్తమండలి సభ్యులతో కె.ఎం.ప్రతాప్

పేట్‌బషీరాబాద్, మే14 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధి కుత్బుల్లాపూర్ గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో హనుమాన్ భక్తమండలి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకలకు రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కె.ఎం.ప్రతాప్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కె.ఎం ప్రతాప్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలందరికి ఆయురారోగ్యాలు, సుఖ, సంతోషాలు కలుగజేయాలని స్వామి వారిని వేడుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తమండలి సభ్యులు రామేశ్వర్‌రెడ్డి, సుధాకర్‌గౌడ్, వెంకటేష్, శ్యామ్,బలవంతరెడ్డి, సుధాకర్ ముదిరాజ్, కన్నా, అంజి,రాజ్‌ఠాకూర్,మహేందర్‌గౌడ్, కమలాకర్‌గౌడ్, వేణు, మధు,అర్జున్,మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## జీడిమెట్ల డివిజన్‌లో ఎమ్మెల్యే ప్రగతి యాత్ర



పాదయాత్రలో స్థానికులతో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

పేట్‌బషీరాబాద్, మే14 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధిలోని శ్రీకృష్ణ నగర్, గణేష్ హౌజింగ్ కాలనీలలో ఆదివారం ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ప్రగతి యాత్ర చేపట్టి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు సీసీ రోడ్డు, మంజీరా పైపులైన్, కొత్త డ్రైనేజీ పైపులైన్, రోడ్డు వెడల్పు పనులు, బీటీ రోడ్డు, కరెంటు స్తంభాలు, 3ఫేజ్ లైన్, మ్యాన్‌హోల్స్ తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఈఈ భానుచందర్, ఏఈ సురేందర్ నాయక్, మేనేజర్ అనూష, కాలనీ సంక్షేమ సంఘాల సభ్యులు, కాలనీవాసులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐదు తరాల' కథలు ఆవిష్కరణ



గులాబీల మల్లారెడ్డి రచించిన 'ఐదు తరాలు' కథల సంపుటిని ఆవిష్కరిస్తున్న ఏనుగు నరసింహారెడ్డి, మంత్రి శ్రీదేవి

చిక్కడపల్లి, మే 14 ప్రభాతవార్త: ప్రముఖ రచయిత గులాబీల మల్లారెడ్డి రచించిన 'ఐదు తరాలు' కథలు ఐదు తరాల పోరాట గాథలని ప్రముఖ కవి, మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ అన్నారు. తెలంగాణ సాహితీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఆనందాచారి అధ్యక్షతన జరిగిన గులాబీల మల్లారెడ్డి రచించిన 'ఐదు తరాలు' కథల ఆవిష్కరణ సభ ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి ఆవిష్కరించి ప్రసంగించారు. మల్లారెడ్డి తాత, ముత్తాతల నుండి తన వరకు పేదల కోసం చేసిన పోరాటాల కథలు ఆనాటి చరిత్రను నమోదు చేశాయని అన్నారు. విశిష్ట అతిథులుగా హాజరైన తెలంగాణ అధికార భాషా సంఘం అధ్యక్షురాలు మంత్రి శ్రీదేవి మాట్లాడుతూ గులాబీల మల్లారెడ్డి రచించిన 'ఐదు తరాలు' కథల సంపుటి తెలంగాణ మాండలికాన్ని ప్రతిబింబిస్తున్నాయని అన్నారు. కె.ఆనందాచారి మాట్లాడుతూ ఐదు తరాలు ఈ నేల కోసం చేసిన పోరాటాలను కథల రూపంలో తీసుకురావడం ముదావహం అని అన్నారు. సభలో ప్రముఖ కవులు గుడిపాటి, రాపోలు సుదర్శన్, ప్రమోద్ ఆవంచ, అన్నవరం దేవేందర్, అనంతోజు మోహనకృష్ణ పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి: మద్దెర్ల శ్యామ్ సుందర్

అడ్డగుట్ట, మే 14 ప్రభాతవార్త: పేద ప్రజల కోసం వివిధ ప్రాంతాల్లో ప్రవేశపెట్టే ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని బిజెపి సీనియర్ నాయకులు వెంకటరమణి, నాగేశ్వర్ రెడ్డిలు పేర్కొన్నారు. తెలంగాణ కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల జ్ఞాపకార్థం బిజెపి సీనియర్ నాయకులు మద్దెర్ల శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో ఆదివారం చిలుకలగూడ చౌరస్తాలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకోలేక అవస్థలుపడుతున్నారని, అటు వంటి వారిని హక్కున చేర్చుకొని మెరుగైన వైద్యం అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలన్నారు. బీపి,షుగర్, డెంటల్, గైనిక్, చిన్నపిల్లలు, జనరల్ వంటి వివిధ రకాల వైద్య పరీక్షలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మద్దెల శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు శ్యామ్ సుందర్‌ను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ప్రభుగుప్త, రవిప్రసాద్ గౌడ్, శారధ మల్లేశ్, మంజుల, శ్రీనివాస్,రాజేశ్,నరేందర్,మహేశ్ పాల్గొన్నారు.

## తెలంగాణ సారస్వత పరిషత్ 8దశాబ్దాల వేడుకలు

నాంపల్లి, మే 14 ప్రభాతవార్త : తెలుగుభాషా పరిరక్షణ, పరివ్యాప్తికి నిజాం పాలనకాలంలో వెలసిన ఆనాటి ఆంధ్ర సారస్వత పరిషత్తు, తెలంగాణ రాష్ట్రమేర్పడిన తర్వాత నేటి తెలంగాణ సారస్వత పరిషత్తు మే నెలలో నాలుగు రోజులపాటు 8 దశాబ్దాల వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకోనున్నట్లు పరిషత్తు అధ్యక్షుడు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జె.చెన్నయ్యలు మీడియాకు వివరించారు. ఇందులో భాగంగా 24, 25 తేదీల్లో బాలసాహిత్య సమ్మేళనం నిర్వహించనున్నట్లు తెలిపారు. పద్మభూషణ్ డా. కె.ఐ.వరప్రసాదరెడ్డి మాతృమూర్తి కె.శాంతమ్మ స్మృత్యర్థం ప్రత్యేకంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో ఉభయ తెలుగురాష్ట్రాలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల నుండి వందమందికిపైగా బాలసాహితీవేత్తలు, రచయితలు, తెలుగు ఉపాధ్యాయులు వక్తలుగా, మరో వందమందికిపైగా ప్రతినిధులుగా పాల్గొబోతున్నట్లు వివరించారు. ప్రత్యేకించి బాలల్లో నైతిక విలువలు, తెలుగు భాషాభినివేశం, సంస్కృతి, కళలు, పండుగలు, సంప్రదాయాలు, వైజ్ఞానిక విషయాలు మొదలైన పలు అంశాలపై సదస్సులు, బాలలకు ఉపన్యాస కళ, కథ చెప్పడంలో నైపుణ్యం కలిగించడం, సంగీతం, నృత్యం, నాటకం, చిత్రలేఖనం, శిల్ప కళల గురించి పరిచయం వంటి అంశాలతోపాటు పలువురు బాల రచయితల అనుభవాలు మొదలైన కార్యక్రమాలుంటాయని వారు పేర్కొన్నారు. ఈ నెల 26న సారస్వత పరిషత్తు 80 ఏళ్ల పూర్తయ్యే రోజున పద్య / గేయ, వచన కవిత్వం, కథ, నవల, సాహిత్య విమర్శ ఇతరత్రా విభాగాల్లో ఈ సంవత్సరం నిర్వహించిన పోటీలో బహుమతి పొందిన వారికి, పోటీతో నిమిత్తం లేకుండా గౌరవ పుర స్కారంగా ఎంపికైన వారికి 20వేల రూపాయల చొప్పున పురస్కారాలు అందజేయనున్నట్లు శివారెడ్డి, చెన్నయ్యలు తెలిపారు. ఈ నెల 27న ఆధునిక తెలంగాణ వైతాళికులు సురవరం ప్రతాపరెడ్డి జయంతి ఉత్సవాన్ని కూడా పరిషత్తు ఘనంగా నిర్వహించనున్నట్లు వారు సవివరపరిచారు.

## 18న 'బిసిల ఘోష.. బిజెపి భరోసా'

సైదాబాద్, మే 14 ప్రభాతవార్త : ఓబిసి మోర్చా తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీన నాగోల్‌లోని శుభం కన్వెన్షన్ హాల్‌లో జరిగిన 'బిసిల ఘోష–బిజెపి భరోసా' సదస్సులో బిసిలు అంతా పాల్గొని విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. అనంతరం హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ అధ్యక్షతన ఖైరతాబాద్ నియోజకవర్గంలోని సాగర్ సొసైటీలో నిర్వహింఇన ఓబిసి మోరాచ సమావేశంలో చింతల రామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, సిఎం కెసిఆర్ బిసిల సంక్షేమానికి పెద్దపీట వేయకుంటే ఓబిసిల ఉసురు తప్పదన్నారు. కేశబోయిన శ్రీధర్ మాట్లాడుతూ, బిసిలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సమావేశంలో ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు వినోద్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి రమేష్, సత్యనారాయణ, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ వెంకటస్వామి, డివిజన్ అధ్యక్షుడు,ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

### భూలక్ష్మి దేవాలయం వైపునుంచి రాంనాథ్ ఆశ్రమం వైపు వెళ్లే రహదారిలో

# లారీలనుంచి లోడింగ్, అన్‌లోడింగ్ జరుగుతుంది

బేగంబజార్, మే 14 ప్రభాతవార్త: గోషామహల్ నియోజకవర్గంలోని పలు ప్రాంతంలో వాహనాల రద్దీ వల్ల తరచుగా ట్రాఫిక్ జామ్ ఏర్పడుతున్నది. దీంతో వివిధ ప్రాంతాలకు ప్రయాణం చేస్తున్న ప్రజలు నరకయాతనకు గురవుతున్నారు. సరిహద్దుల సాకుతో కోల్సావాడి,రాంనాథ్ ఆశ్రమం, దంతకళాశాల వెనుక వైపు రహదారి, ఇరువైపుల్లా ద్విచక్రవాహనాలను మొదలుకుని కార్లు, లారీలను అడ్డదిడ ంగా వాహనాలు పార్కింగ్ చేసి ఉంటున్నాయి. ముఖ్యంగా ప్రధాన వ్యాపార వాణిజ్య కేంద్రం కావడంతో వివిధ రాష్ట్రాల నుంచి లారీలలో వచ్చే సరుకులనతో పాటు ట్రాన్స్‌పోర్టు యాజమానులు ఇతర జిల్లాలకు తరలించే సామాగ్రిని సైతం అక్కడ నిలిపి లోడింగ్, ఇన్‌లోడింగ్ చేస్తున్నారు.ట్రాఫిక్ పోలీసులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తుంటారు.కొన్ని సందర్బాలలో వాహనదారుల మధ్య చిన్న, చిన్న గొడవలు చోటు చేసుకుంటున్నాయి.బేగంబజార్ చత్రి మీదుగా ఎంజెమార్కెట్,నాంపల్లి వైపు మీదుగా ప్రయాణం చేస్తున్న ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించాల ని పలుమార్లు సంబంధిత అధికారులకు మొరపెట్టుకున్నప్పటికి ఫలితం లేకపోయిందని ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతోసైతం ట్రాఫిక్ సుడిగుండంలో చిక్కుకుని తీవ్ర అసౌకర్యానికి లోనవుతున్నారు. ధుమ్ము, ధూళిని భరించలేక స్థానికులు నానా అవస్థలు పడుతున్నారు. మహిళలు, వృద్ధులు రోడ్డు మీదుగా నడిచి వెళ్ళె సమయంలో పడుతున్న బాధలు వర్ణనాతీతం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించటానికి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. భూలక్ష్మి దేవాలయం నుంచి అఫ్జల్‌గంజ్ వెళ్లే రహదారి కూడా వాహనాలతోపాటు వైన్స్‌లో మద్యం కొనుగోలు చేసేవారి వాహనాలు రహదారిపై అడ్డదిడ్డంగా పెడుతుంటారు.

## మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా మదర్స్‌డే వేడుకలు

సంజీవరెడ్డి నగర్, మే 14, ప్రభాతవార్త: సృష్టికి మూలం అమ్మ.. అలాంటి అమ్మ గురించి ఎంత చెప్పినా తక్కువేనని సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ తలసాని సాయికిరణ్ యాదవ్ అన్నారు. ఆదివారం మదర్స్ డే సందర్భంగా అమీర్‌పేటలోని బుద్ధనగర్ కమిటీ హాల్‌లో గణేష్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి పలువురు మహిళలను సన్మానించారు. ముందుగా ఆయనకు మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. అనంతరం సనత్‌నగర్‌లోని బికె గూడ పార్క్ వద్ద శ్రీనివాస సమాజ సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మదర్స్‌డే వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్‌డిఓ వసంత, కార్పోరేటర్ కొలన్ లక్ష్మీబాల్‌రెడ్డి, మాజీ కార్పోరేటర్ నామన శేషుకుమారి, బల్కంపేట ఆలయ ఈఓ అన్నపూర్ణ, పలువురు మాతృమూర్తులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 250మంది మహిళలకు చీరలను పంపిణీ చేశారు. తదనంతరం సాయికిరణ్‌యాదవ్ మాట్లాడుతూ మహిళలు అందరికీ మదర్స్‌డే శుభాకాంక్షలు తెలిపారు. మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్య దేవోభవ అంటూ మొదటగా అమ్మనే గౌరవిస్తామని, అది అమ్మకు ఉన్న గొప్పతనం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వహ కులు రోజారెడ్డి, శ్రీనివాస్ సమాజ సేవాసమితి అధ్యక్షులు పార్థసారధి, దాతలు సుశీల, చంద్రశేఖర్, ముకుందలాల్, రఘురామ్, సమితి సభ్యులు బాలత్రిపురసుందరి, రాంమూర్తి, సత్యనారాయణ, కృష్ణారెడ్డి, విఠల్‌రెడ్డి, సీనియర్ సిటీజన్స్ ప్రసాద్, సహదేవ్, మాణిక్‌పాటిల్ పాల్గొన్నారు.

## చిలుకానగర్ మాల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



మాల సంక్షేమ సంఘం ప్రతినిధులతో అధ్యక్షుడు మహేందర్, రవికుమార్

నాచారం, మే 14 ప్రభాతవార్త: చిలుకానగర్ మాల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడుగా అల్లిబిల్లి మహేందర్, ప్రధాన కార్యదర్శిగా బెజ్జం రవికుమార్, కోశాధికారిగా కొండ్రా కనకరాజు గెలుపొందారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మహేందర్ మాట్లాడుతూ మాలల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతానని, వారికి ఎలాంటి సమస్య వచ్చినా వెన్నంటే ఉండి పరిష్కరిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాల సంక్షేమ సంఘం ప్రతినిధులు కొండ్ర రాములు, కొంగరి రామచందర్, పొడిశెట్టి కృష్ణ, పడిగం రామ నరసయ్య, వజ్జల ఆంజనేయులు, నక్క సురేందర్, దేవుళ్లకు పురుషోత్తం, వచ్చేలా మల్లేష్, మాస శేఖర్, భర్తకి అంజయ్య, అనిత, జోరుగ సుదర్శన్, అల్లిబిల్లి పూలమ్మ, కొండ్ర యాదయ్య, మంచి నీళ్ల శ్రీను, బాబురావుల శ్రీను, బద్దం యాదమ్మ, రాకృష్ణ, రాజయ్య, అంజయ్య, గునింటి శివ, మురళి, దామోదర్, ఆశయ్య, మహేందర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

### భక్తిశ్రద్దలతో హనుమాన్ జయంతి వేడుకలు

ఘట్‌కేసర్, మే 14, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలంలో హనుమాన్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. గ్రామాల్లో ఉదయం నుంచే భక్తులు ప్రత్యే క పూజలు నిర్వహించారు. శ్రీఅంజనేయస్వామికి ఆకుపూజ, చంధన అలంకరణ, అభిషేకాలు చేశా రు. ఘట్‌కేసర్ శివారెడ్డిగూడలోని దండ్లగడ్డ ప్రసన్న వీరాంజనేయస్వామి ఆలయంలో అంజనేయస్వామిని దీక్షాపరులు, భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఘట్‌కేసర్ బాలాజీనగర్ గీతామందిర్ లో, ఘణాపూర్ శ్రీసీతారామాంజనేయస్వామి, ఎదులా బాద్ ఊరహనుమాన్, హనుమజ్జయంతిని భక్తిశ్రద్దలతో నిర్వహించారు.

## ఆలయ అభివృద్ధికి పాలకమండలి సభ్యులు కృషి చేయాలి : మంత్రి తలసాని



మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌తో పాలకమండలి సభ్యులు

సంజీవరెడ్డి నగర్, మే 14, ప్రభాతవార్త : ఆలయానికి వచ్చే భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ ఆలయ అభివృద్ధికి పాలకమండలి సభ్యులు కృషి చేయాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం హనుమాన్ జయంతి సందర్భంగా అమీర్‌పేటలోని హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం ఆలయంలో నూతనంగా నిర్మించిన కార్యాలయాన్ని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఆలయంలో ఇప్పటికే దాతల సహకారంతో అనేక అభివృద్ధి పనులు చేసినట్లు వివరించారు. ఆలయ సమగ్ర అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ నామన శేషుకుమారి, ఈఓ విటలయ్య, నాయకులు అశోక్‌యాదవ్, ఉమానాథ్‌గౌడ్, సభ్యులు నరేందర్‌రెడ్డి, సత్యనారాయణ, శేఖర్‌గౌడ్, జిత్తు, అనిల్‌యాదవ్, భాస్కర్, లక్ష్మి, రాజేశ్వరి పాల్గొన్నారు.

## కర్ణాటకలో గెలుపుతో కాంగ్రెస్ సంబురాలు

ఘట్‌కేసర్, మే 14, ప్రభాతవార్త: కర్నాటక రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో ఆపార్టీ శ్రేణులు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఘట్‌కేసర్ పట్టణంలో మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బాణా సంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్బంగా కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపుపై నినాదాలు చేస్తూ నాయకులు మిఠాయిలు తినిపించుకున్నారు. చౌదరిగూడ, వెంకటాపూర్, తేనుగూడెం తదితర గ్రామాల్లో నాయకులు విజయోత్సవ సంబరాలు జరిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, తెలంగాణాలో కూడా కర్నాటక ఫలితాలు వచ్చే అవకాశం ఉందన్నారు. రైతులకు ఋణమాఫీ, డబుల్‌బెడ్‌రూమ్, దళితులకు 3 ఎకరాల భూమి పంపిణీ వంటి పథకాలను అమలు చేయడంలో బీఆర్ఎస్ సర్కారు విఫలమైందని విమర్శించారు. పెట్రోలు, గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలను పెంచి బిజెపి ప్రభుత్వం పేద, సామన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కర్రె రాజేశ్, ఎంపిటిసి పులకంటి భాస్కర్‌రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త శుశాంత్‌గౌడ్, ప్రధానకార్యదర్శి కొమ్మిడి శివప్రదీప్‌రెడ్డి, డీసీసీ మాజీ సభ్యులు ఎన్‌వై.భానుప్రకాష్, వార్డుసభ్యులు మంచాల సుధాకర్, రడమల్ల బోజిరెడ్డి, మాజీ వార్డుసభ్యులు మామిండ్ల ముత్యాలుయాదవ్, పసులాది నర్సింగ్‌రావు, బొమ్మగోని శ్రీనివాస్‌గౌడ్, గ్రామకమిటీల అధ్యక్షులు కప్పరి భాస్కర్‌గౌడ్, కట్ట అంజనేయులుగౌడ్, సిహెచ్.పరమేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

## నేటి నుంచి నూతన భవనం నుంచి చిక్కడపల్లి పోలీసుస్టేషన్ కార్యాకలాపాలు

చిక్కడపల్లి, మే 14 ప్రభాతవార్త: చిక్కడపల్లి వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి ఆలయం వద్దనున్న నూతన భవనం నుంచి చిక్కడపల్లి పోలీసుస్టేషన్ కార్యకలాపాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని పాత పోలీసుస్టేషన్ భవనం నుంచి ఫర్నీచర్, కంప్యూటర్లు, ఫైల్స్ తదితర పరికరాలు, కాగితాలు అన్నీ నూతన భవనంలోకి తరలించారు. ఇప్పటికే స్టేషన్ సిబ్బంది నూతన భవనంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కాగా శనివారం లాంఛనంగా నూతన భవనంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భవనాన్ని రంగురంగు విద్యుత్‌దీపాలతో అలంకరణలు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ వెంకటేశ్వర్లు, అదనపు డీసీపీ రమణారెడ్డి, చిక్కడపల్లి ఏసీపీ ఎ.యాదగిరి, చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్ ఎన్.సంజయ్‌కుమార్, అదనపు ఇన్‌స్పెక్టర్ పిడమర్తి నరేశ్, అడ్మిన్ ఎస్ఐ కె.వెంకటరమణ, ఎస్ఐలు కె.శిశుపాల్‌రెడ్డి, సిహెచ్.నాగరాజు, ఎ.సందీప్‌రెడ్డి, జె.కిరణ్‌కుమార్, సిహెచ్.శ్రీనివాస్‌రెడ్డి, పి.అభిలాష్ తదితరులు పాల్గొన్నారు. కాగా మరో నెలరోజుల్లోన నగరంలోని నూతన పిఎస్‌లు, నూతన భవనాలను హోంమంత్రి, డీజీపీ, నగర సీపీలు ప్రారంభచనున్న నేపథ్యంలో చిక్కడపల్లి పోలీసుస్టేషన్ నూతన భవనాన్ని కూడా అప్పుడే ప్రారంభిస్తారని తెలిసింది. ఇదిలా ఉండగా క్రాస్‌రోడ్స్‌లోని పాత భవనంలో దోమలగూడ పిఎస్‌ను తాత్కాలికంగా ఏర్పాటుచేస్తారని పోలీసులు తెలిపారు. భవనంపై భాగంలో ఉన్న చిక్కడపల్లి పోలీసుసబ్ డివిజన్ ఏసీపీ కార్యాలయం యధావిధిగా కొనసాగుతుంది. చిక్కడపల్లి పిఎస్ నూతన భవనంపై భాగంలో నూతనంగా ఏర్పాటు కానున్న సచివాలయం ఏసీపీ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తారని తెలిసింది.




## రేడియో కాలనీవాసుల సమస్యలపై సమావేశం : ఎమ్మెల్యే



సమస్యలపై కాలనీవాసులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**వనస్థలిపురం, మే 14 ప్రభాతవార్త :** వనస్థలిపురం డివిజన్ పరిధిలోని రేడియో కాలనీ సమస్యలపై కాలనీవాసులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ఎల్.బి. నగర్ సర్కిల్ వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ వినోద్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. ముఖ్యంగా వర్షపునీరు పోవడానికి సరయిన ఔట్ లేట్ లేకపోవడం తో వర్షపునీరు మొత్తం కాలనీలో నిలిచి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నా మని తెలిపారు. వర్షపునీరు పోవడానికి సరైన ఔట్ లేట్ ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ రేడియో కాలనీ ముందు ఒక ప్రైవేట్ స్థలంలో ఉండడం వల్ల వర్షపునీరు పోవడానికి ఇబ్బందులు పడడం జరుగుతుందని, ఆ స్థల యజమాని స్వర్గీయ ముద్దగోని బాబయ్య కుమారుడు ముద్దగోని సుమన్‌గౌడ్‌ను పిలిపించి వారి స్థలంలో కొంత దారి ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అభ్యర్థన మేరకు స్థలం ఇవ్వడానికి సుమన్‌గౌడ్ ఒప్పుకోవడంతో ఆ స్థలంలో రెండు ఫీట్ల పైప్ లైన్ 350 మీటర్ల మేరకు వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ పనులు సకాలంలో పూర్తయితే రేడియో కాలనీ వాసులకు వరదముంపు నుంచి పూర్తి స్థాయి విముక్తి లభిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వనస్థలి పురం డివిజన్ మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, డివిజన్ బారాస అధ్యక్షులు చింతల రవికుమార్‌గుప్తా, అజయ్ యాదవ్, కాలనీ అధ్యక్షులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించాలి

### : రాచకొండ కమీషనర్ డిఎస్ చౌహాన్



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న రాచకొండ కమీషనర్ డిఎస్ చౌహాన్: పక్కన మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డి తదితరులు

**సరూర్‌నగర్, మే 14 ప్రభాతవార్త:** విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ క్రమశిక్షణ కూడిన విద్యను అభ్యసించి నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించాలని రాచకొండ పోలీస్ కమీషనర్ డిఎస్ చౌహాన్ పిలుపునిచ్చారు. హైదరాబాద్‌కు ఆనుకొని ఉన్న మీర్‌పేట్ మేడిబౌలిలోని టికెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో 21 వార్షికోత్సవాలు కనుల పండువగా జరిగాయి. ఈ సందర్భం గా టికెఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి తీగల హరినాథ్‌రెడ్డి, కోశాధికారి తీగల అమర్‌నాథ్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిఎస్ చౌహాన్ సొసైటీ చైర్మన్, మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారం భించారు. అనంతరం ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి దుర్వ్యసనాలకు లోనుకాకుండా కష్టపడి చదివి కళాశాలకు, తల్లిదం డ్రులకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. దుర్వ్యసనాలు, ర్యాగింగ్, డ్రగ్స్‌కు ప్రతి ఒక్క విద్యార్థి దూరంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకుంటూ మంచి స్నేహ పూరిత వాతావరణంలో ఉండాలని ఆయన కోరారు. మంచి స్నేహితులు ఉంటే జీవితంలో ఎప్పుడైనా ఉపయోగపడతారని ఆయన అన్నారు. నిర్దేశిం చుకున్న లక్ష్యాలను చేరుకొని విద్యార్థులు జీవితంలో స్థిరపడాలని ఆయన అన్నారు. కాగా వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృ తిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. వార్షికోత్సవం సందర్భంగా ఉత్తమ విద్యార్థులకు, లెక్చరర్లకు కమీషనర్ చేతుల మీదుగా బహుమతులను పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో తీగల అరుంధతి కృష్ణారెడ్డి, రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ డాక్టర్ తీగల అనితా హరినాథ్‌రెడ్డి, తీగల తులసి అమర్‌నాథ్‌రెడ్డి, కాలేజీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గడ్డమీది లక్ష్మీనర్సింహారెడ్డి, పలువురు ప్రిన్సిపాళ్ళు, హెచ్‌ఓడిలు, ప్రొఫెసర్లు, లెక్చరర్లు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక భావనలతో మానసిక ప్రశాంతత : దదువై రాధాకృష్ణ

**మలక్‌పేట, మే 14 ప్రభాతవార్త :** ఆధ్యాత్మిక భావనలతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఎబిసి సభ్యులు దదువై రాధాకృష్ణ, వాణి బాల, మణినాయుడు పేర్కొన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ నిర్వాహకులు ప్రముఖ యోగా గురువు రవిశంకర్ గురూజీ జన్మదినాన్ని పురస్కరించుకొని ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించారు. అదే విధంగా ధ్యాన సత్సంగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రముఖ సింగర్స్ శాలినీజీ, శ్రీనివాస్‌జీలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛందం గా పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. యోగా, ధ్యానంతో చక్కటి ఆరోగ్యం, మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. ఆరోగ్యంగా ఉంటే మనం ఏ పనినైనా సాధించగలుగుతామన్నారు. కార్యక్రమంలో వీడిసి, ఎస్‌టిసి, అపెక్స్, డిడిసి, ఎబిసి టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చంపాపేటలో కాంగ్రెస్ పార్టీ సంబరాలు



సంబరాల్లో పాల్గొన్న శ్రీపాల్ రెడ్డి

**సైదాబాద్, మే 14, ప్రభాతవార్త:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించిన సందర్భంగా చంపాపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాచర్ల పల్లి శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో చంపాపేట్ లో సంబరాలు నిర్వహించారు. మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు.అనంతరం డివిజన్లోని చంపాపేట, కర్మన్‌ఘాట్, బైరామల్‌గూడలలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. బాణాసంచా కాల్చి మిఠాయిలు తినిపిం చుకున్నారు. ఈ సందర్భంగా శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ కర్ణాటక ఫలితాలే తెలంగాణ లోను రానున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సారయ్య, మాతంగి యాదగిరి, నారాయణ, తోకటి కిరణ్, గడ్డం వెంకటేష్ ,సునీల్ బిట్టు చిరంజీవి, రాము యాదవ్ ,జంగయ్య కార్మికొండ శివ, రేండ్ల శివ, వీరేష్ గౌడ్ ,తిరుపతి, రఘు మహిళా నాయకురాలు సుజాత యాదమ్మ అనిత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి : చైర్మన్ రాజేశ్వర్‌రెడ్డి



విద్యార్థులను అభినందిస్తున్న చైర్మన్ రాజేశ్వర్‌రెడ్డి

**మలక్‌పేట, మే 14 ప్రభాతవార్త :** విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని దిల్‌సుఖ్‌నగర్ ప్రగతి జూనియర్ కాలేజ్ ఫర్ గర్ల్స్ చైర్మన్ ఆర్.రాజేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఇంటర్ పరీక్షాఫలితాలలో అత్యుత్తమమార్కులు సాధించిన విద్యార్థులను ఆయన పుష్పగుచ్ఛాలను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అంకితభావంతో చదువుకుని తమ లక్ష్య సాధన కోసం కృషి చేయాలన్నారు. తమ విద్యా సంస్థలో పాఠ్యాంశాలను బోధించ డంతోపాటు ఉపాధి అవకాశాలు కల్పించడానికి పలు అంశాలపై శిక్షణ ఇస్తు న్నామన్నారు. ఇంటర్ దశ విద్యార్థులకు చాలా కీలకమైనదని, నిర్ణిత లక్ష్యాల ను ఏర్పాటుచేసుకుని వాటిసాధనకు శ్రమించాలన్నారు. అత్యుత్తమ అధ్యాపక బృందంతో విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ టి.చిన్నారెడ్డి, ప్రిన్సిపల్ నీరజ, అధ్యాపకులు సంధ్య, సుధీర్, ప్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## నేడు రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ వద్ద ఫాక్స్ కాన్ టెక్నాలజీస్ కంపెనీ శంకుస్థాపన

**ఎల్.బి.నగర్, మే 14 ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా నూతన కార్యాలయం ఎదురుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన ఫాక్స్ కాన్ టెక్నాలజీస్ కంపెనీ శంకుస్థాపన సోమవారం ఉదయం 9.30గంటలకు ఉంటుందని మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ ప్రధానకార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ తెలిపా రు. ఫాక్స్‌కాన్ టెక్నాలజీస్ కంపెనీ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా మున్సిపల్‌శాఖ మంత్రి కేటీఆర్, విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గంలో ని ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల చైర్మన్లు, డైరెక్టర్లు, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా అన్నదానం

**మన్సూరాబాద్, మే 14 ప్రభాతవార్త :** హనుమాన్ జయంతిని పురస్కరించు కుని మన్సూరాబాద్ సెంట్రల్ బ్యాంక్‌కాలనీలో శ్రీ ఉమా మహేశ్వర దేవాల యంలో శ్రీ ఆంజనేయస్వామికి ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఫౌండర్, చైర్మన్ జక్కిడి ప్రభాకర్‌రెడ్డి దంపతులు ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిదంగా అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని ఆంజనేయ స్వామికి 108 సార్లు పారాయణం చేసి పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జక్కిడి దంపతులు భక్తులకు అన్నదానం చేశారు.

## మారుతీనగర్‌లోని ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం ఇన్‌సెట్‌లో పూల అలంకరణలో స్వామివారు

**ఎల్.బి.నగర్, మే 14 ప్రభాతవార్త :** శ్రీహనుమాన్ జయంతి వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కొత్తపేట మారుతీనగర్‌లోని శ్రీప్రసన్నాంజనేయ స్వామి, శ్రీరాజరాజేశ్వరి, శ్రీహరిహరసుత అయ్యప్పస్వామి వారి దేవాలయం లో శ్రీహనుమజ్జయంతి ఉత్సవాలను ఆదివారం వైభవోపేతంగా నిర్వహిం చారు. ఈనెల 10వ తేదీ నుంచి 15వ తేదీ వరకు దేవాలయంలో శ్రీహనుమ జ్జయంతి ఉత్సవ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీహనుమజ్జయంతి సందర్భంగా పంచసూక్తములతో పంచామృతా భిషేకము, శత సహస్ర నాగవల్లి పత్రపూజ, సహస్రాచ్యుత ఫలార్చన, నీరాజ నం మంత్రపుష్పములు, శ్రీహనుమత్ రథోత్సవం తదితర కార్యక్రమాలను దేవాలయం ప్రధాన అర్చకుడు సుధీర్‌శర్మ నేతృత్వంలో వేద బ్రాహ్మణుల మంత్రోచ్చరణ మధ్య భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. జయంతి వేడుకలను తొలగించేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ ప్రతినిధులు లింగాల నాగేశ్వరరావు, మురళీధర్ రావు, రాయుడు, మల్లేశం, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అనాధ ఆడపిల్లలకు అండ : చిలుక



చెక్కు అందజేస్తున్న చిలుక ఉపేందర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, మే 14 ప్రభాతవార్త :** మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి మాతృమూర్తి చిలుక హైమవతికి వచ్చే పెన్షన్ డబ్బుల నుండి మునగనూర్ గ్రామంలో వేమూరి విజయలక్ష్మి స్థాపించిన సెంట్రల్ ఫర్ సోషల్ సర్వీస్ సంస్థకు రూ.25వేల చేక్‌ను ఆదివారం నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద అనాధ ఆడ పిల్లలకు వ్యక్తిగత అవసరాలకు విని యోగించాలని సూచించారు. వారికి ఎలాంటి అవసరం ఉన్న తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. అందరూ కూడా సామాజిక భాధ్యతగా భావిస్తూ తమ వంతు సహాయం చేయాలని విజ్ఞప్తి చేసారు.

## హనుమంతుడికి దేప దంపతుల పూజలు

**ఎల్.బి.నగర్, మే 14 ప్రభాతవార్త :** శ్రీహనుమాన్ జయంతి వేడుకలను పుర స్కరించుకొని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి, ఆయన సతీమణి మాజీ కార్పొరేటర్ దేప సురేఖలు దేవాల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్కే పురం డివిజన్ అల్కాపురి కాలనీలోని ప్రసన్నఆంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ జయంతి సంద ర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలలో భాస్కర్‌రెడ్డి దంపతులు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా హనుమంతుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం నిర్వాహకులు వారిని సత్కరించారు.

## టౌన్ ప్లానింగ్‌లో అక్రమాలు పుట్టగొడుగుల అక్రమ నిర్మాణాలు

### అవినీతి అధికారులతో జిహెచ్‌ఎంసి ఖజానాకు గండి

### భవిష్యత్తులో ఇబ్బందులు జరిగితే ఎవరు బాధ్యులు

### సరూర్‌నగర్ సర్కిల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారుల సెటిల్‌మెంట్లు

### చిన్న గల్లీలలో బహుళ అంతస్తుల నిర్మాణాలు - ఫిర్యాదులతో పరిష్కారం కానీ సమస్యలు



పుట్టగొడుగుల్లా వెలుస్తున్న అక్రమ నిర్మాణాల దృశ్యం

**ఎల్.బి.నగర్ మే 14 ప్రభాతవార్త :** చిన్న గల్లీలో కూడా అక్రమ నిర్మాణాలు ఏవేచ్ఛగా కొనసాగుతున్నాయి. అక్రమ నిర్మాణపై ఎన్ని ఫిర్యాదులు చేసినా పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. సరూర్‌నగర్ సర్కిల్ పరిధిలోని టౌన్ ప్లానింగ్‌అధికారులు, సిబ్బంది వ్యవహరిస్తున్న తీరుపాట్ల పలువురు తీవ్ర ఆగ్ర హం వ్యక్తం చేస్తున్నారు. టౌన్‌ప్లానింగ్ నిబంధనలను అతిక్రమించి అక్రమ నిర్మాణాలు జరగడం టౌన్‌ప్లానింగ్ అధికారుల పట్ల వరంగా మారింది. అక్ర మనిర్మాణాలకు సంబంధించి స్థానికులు ఎవరైనా ఫిర్యాదులు చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులకే లాభం చేకూరుతుందనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఎవరు స్పందించడం లేదని పలువురు ఫిర్యాదుదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సరూర్‌నగర్ సర్కిల్ పరిధిలోని గడ్డిఅన్నారం, చైతన్యపురి డివిజన్ పరిధిలో అక్రమ భవన నిర్మా ణాల పరంపర యదేచ్ఛగా కొనసాగుతూనే ఉంది. ముఖ్యంగా గడ్డిఅన్నారం డివిజన్‌పరిధిలో చిన్నపాటి వర్షాలకు కాలనీలు ముంపునకు గురవుతున్నాయి అంటే అందుకు అక్రమ నిర్మాణాలే కారణమని స్థానికులు అంటున్నారు. గత 2సంవత్సరాల క్రితం గడ్డిఅన్నారం డివిజన్‌లోని అనేక కాలనీలు ముంపునకు గురయ్యాయి. చిన్నపాటి గల్లిలలో కూడా పెద్ద భవనాలు నిర్మించడం వల్లే వర్షం కారణంగా వస్తున్న వరద నీరు కాలనీలలో చేరి అనేక కాలనీలు ముంపునకు గురవుతున్నాయి. నిర్మాణదారులను నిబంధనల పేరిట అనేక రకాల ఇబ్బందులకు గురి చేసే టౌన్‌ప్లానింగ్ అధికారులకు ఇవన్నీ కనిపించ డం లేదా అని స్థానిక కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. కనీసం 15 ఫీట్ల రోడ్డు కూడా లేని ప్రాంతంలో ఏకంగా ఐదు అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నారుంటే అందుకు టౌన్‌ప్లానింగ్ అధికారులు ఏమేరా నిర్మాణదారులకు సహకరిస్తున్నా రో బట్టబయలవుతుంది. కనీసం ఒక కారు వెళ్లడానికి ఇబ్బందికర పరిస్థితులు ఉన్నగల్లీలో కూడా ఐదంతస్తుల భవన నిర్మాణాలు జరుగుతుంటే టౌన్ ప్లానిం గ్ అధికారులు ఏం చేస్తున్నారని స్థానిక కాలనీవాసులు అధికారుల తీరుపట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఎవరైనా 100, 150 గజాలలో నిర్మా ణాలు జరిపితే మాత్రం టౌన్‌ప్లానింగ్ అధికారులు, సిబ్బంది నిబంధనల పేరిట నానా రకాల ఇబ్బందులకు గురి చేస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నా యి. అక్రమ నిర్మాణాలపై కొరడా ఝులిపించాల్సిన అధికారులే అక్రమార్జనకు పాల్పడుతూ కాలనీల ముంపునకు కారకులవుతున్నారని స్థాని కులు ఆరోపిస్తు న్నారు. స్థానికులు చేస్తున్న ఫిర్యాదులపై స్పందించకపోగా అక్రమ నిర్మాణ దారులకు టౌన్‌ప్లానింగ్ అధికారులు కొమ్ముకాస్తూ పలురకాల సూచనలు కూడా చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. చేతివాటానికి అలవాటు పడ్డ టౌన్‌ప్లానింగ్ అధికారులు సిబ్బంది వ్యవహరిస్తున్న తీరుతో కాలనీలు ముంపుకు గురికావడంతోపాటు అనేక ప్రమాదాలు కూడా చోటు చేసుకుంటు న్నాయి. గత రెండుమూడు నెలలుగా సికింద్రాబాద్, ఆబిడ్స్, బేగంపేటలో భవనాలు అగ్నికి ఆహుతి అయిన ఘటనలు నిత్యం చోటు చేసుకున్నప్పటికీ టౌన్ ప్లా నింగ్ అధికారులు మాత్రం పాటలు నేర్చుకోకపోవడం గమనార్హం. ఎక్కడైనా ప్రమాదాలు జరిగినప్పుడు ఉన్నతాధికారులతో సహా అందరూ హడావిడి చేసి వెళ్తున్నారే తప్ప అక్రమ నిర్మాణాలు జరిగే సమయంలో అడ్డుకట్ట వేయడంలో ఎందుకు ముందడుగు వేయడం లేదని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు చేస్తున్న నిర్వాకం వల్ల జిహెచ్ ఎంసి వందల కోట్ల ఆదాయానికి గండిపడుతోంది. ఇంత జరుగుతున్నా ఏమిటి ఈ మౌనం అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు ఈ విషయంపై దృష్టి సారించకపోతే భవిష్యత్తులో జరిగే ప్రమాదాలకు బాధ్యత వహించాల్సి వస్తుందని కాలనీవాసులు అంటున్నారు.

## ప్రణాళికాబద్ధంగా చేయడం వల్లే మీర్‌పేట్ కార్పొరేషన్ అభివృద్ధి: మంత్రి సబితా ఇంద్రారెడ్డి



మీర్‌పేట్ మంత్రాల చెరువు వద్ద పిల్లల ఆట పరికరాల స్టాండ్లను ప్రారంభించి చిన్నారుల సంతోషాన్ని వీక్షిస్తున్న మంత్రి సబితారెడ్డి

**సరూర్‌నగర్, మే 14 ప్రభాతవార్త:** ప్రణాళికాబద్ధంగా మీర్‌పేట్ మునిసిపల్ కార్పొరేషన్‌ను అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, స్థానిక మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి వెల్లడించారు. కార్పొరేషన్‌లోని లెనిన్‌నగర్ రైతుబజార్ వద్ద రూ.30 లక్షల ఎల్ఆర్ఎస్ నిధులతో నిర్మించిన మహిళా మండలి షాపింగ్ కాంప్లెక్స్‌ను, మీర్‌పేట్ మంత్రాల చెరువు వద్ద ఎల్ఆర్ఎస్‌కు చెందిన మరో రూ.20 లక్షలతో ఏర్పాటు చేసిన పిల్లల ఆట పరికరాలను, పెద్దల ఓపెన్ జిమ్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దశల వారీగా మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని ప్రాం తాలను అభివృద్ధి చేస్తూ స్థానిక చెరువులను ప్రజలకు ఉపయోగపడే విధంగా సుందరీకరిస్తున్నామని వివరించారు. స్థానిక చెరువులు చక్కగా ఆహ్లాదాన్ని అందించేవిధంగా తయారు చేస్తున్నామనీ అదే విధంగా పిల్లలు ఆడుకోవడానికి వివిధ రకాల క్రీడా పరికరాలను ఏర్పాటు చేశామని అన్నారు. ప్రణాళికాబద్ధం గా వ్యవహరించడం వల్లే మీర్‌పేట కార్పొరేషన్‌లో అభివృద్ధి దశల వారీగా సాధ్యమవుతున్నదని సబితారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో మేయర్ ముదావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, బిఆర్ఎస్ ఫ్లోర్‌లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి, డిఇఇ గోపినాథ్, స్థానిక కార్పొరేట ర్లు ధనలక్ష్మి రాజ్‌కుమార్, ధరంకార్ జ్యోతి కిశోర్, మోదల బాలకృష్ణసాగర్, కో-ఆప్షన్ సభ్యులు రవినాయక్, పల్లె జంగయ్య, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ పంతంగి మాధవి వెంకటేశ్వరరావులతో పాటు వివిధ డివిజన్ల కార్పొరేటర్లు వేముల నర్సింహ, ఇంద్రావత్ రవినాయక్, సిద్దాల లావణ్య బీరప్ప, బొక్క రాజేందర్‌రెడ్డి, గజ్జెల రాంచందర్, అక్కి మాధవి ఈశ్వర్‌గౌడ్, బైగళ్ళ బాల మణి, బిఆర్ఎస్ కార్పొరేషన్ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి పి.జోజి, పాలమూరి రాజు, సాలయ్య, గడ్డమీది లక్ష్మణ్, గడియాల కృష్ణతో పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు



పూజలు నిర్వహిస్తున్న లింగాల హరి గౌడ్

**సైదాబాద్, మే 14 ప్రభాతవార్త:** హనుమాన్ జయంతిని పురస్కరించుకుని సూపర్ బజార్ ఆంధ్ర కాలనీలో కొలువైన శ్రీ లక్ష్మి గణపతి ఉమా మహేశ్వర సహిత పంచముఖి దేవస్థానంలో ఓబీసీ మోర్చా మీడియా ప్రతినిధి లింగాల హరిగౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి, గిరి, నర్సింగ్, పటాలే నవీన్ కుమార్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## హబ్సిగూడ అభయాంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు భక్తులకు అన్నప్రసాదంవడ్డించిన కార్పొరేటర్

**నాచారం, మే 14 ప్రభాతవార్త:** హనుమాన్ జయంతి వేడుకలను పురస్కరిం చుకొని చిలుకానగర్‌డివిజన్ పరిధిలోని హబ్సిగూడ అభయాంజనేయ స్వామి ఆలయంలో కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ప్రత్యేక పూజలు చేశారు. కోరిన కోరికలను తీర్చే ఆంజనేయ స్వామి కృపతో ప్రజలు సుఖ సం తోషాలతో ఉండాలని భగవంతుడిని వేడుకున్నట్లు కార్పొరేటర్ చెప్పారు. అనంతరం భక్తులకు ఆమె అన్నప్రసాదం వడ్డించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి కొక్కొండ జగన్, బాణాల నారాయణ రెడ్డి, ముద్దం శ్రీనివాస్ యాదవ్, జంపాల బాలకృష్ణగౌడ్, గుడి మధుసూధన్ రెడ్డి, యాదగిరి, పోచయ్య, ఆలయ కమిటీ సభ్యులు మహంకాళి నరసింహ్మా, రామ్ రాజ్ గౌడ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు. అదేవిదంగా ఉప్పల్ హనుమాన్ టెంపుల్లో హను మాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**మలక్‌పేట, మే 14 ప్రభాతవార్త:** మూసారాంబాగ్ డివిజన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొ న్నారు. డివిజన్‌లోని శాలివాహననగర్‌లో సిసి రోడ్డు నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్‌లో వేగవంతం గా అభివృద్ధి పనులను చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి వర్క్ ఇన్‌స్పెక్టర్ సత్తిరెడ్డి, సూపర్‌వైజర్, కాలనీవాసులు చందు, పున్‌రెడ్డి కృష్ణారెడ్డి, సందీప్, సంతోష్, శంకర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆనంద్‌బాగ్ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ....

**మల్కాజిగిరి, ప్రభాతవార్త :** ఆనంద్‌బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయం లో వేంచేసి ఉన్న శ్రీ సంకట విమోచన ఆంజనేయ స్వామి వారు జయంతి సందర్భంగా ప్రాతఃకాలంలో స్వామికి ఆరాధన, అనంతరం ఆంజనేయస్వామి వారికి పంచామృత అభిషేకం, ఫల రస సహిత సిందూర అభిషేకం, వస్త్ర అలంకరణ, వివిధ రకాల పండ్లు పూలతో అలంకరణ అనంతరం, లక్ష తమలపాకులతో సహస్రనామార్చన, మహానివేదన, హారతి మంత్ర పుష్పం, తీర్థ ప్రసాద వితరణ, గోష్ఠి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తులసి వెంకటరమణాచార్యులు, కార్యనిర్వహణాధికారి ఎ బి రవీంద్రరెడ్డి, ఆలయ క్లర్క్ సంద్ర సుధాకర్, మాజీ చైర్మన్లు ఉమేష్‌సింగ్, రాందాస్ సంతోష్‌ముదిరాజ్, మాజీ ధర్మకర్తలు గణేష్, ఆలాపన, భక్తులు రాధ, మాధవి, జయశ్రీ, దుర్గా భవాని, మీనాక్షి, రత్నమాల, పద్మజ, రత్న మాణిక్యం, గిరిబాబు, మధన్‌మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్‌లో ప్రణాళికబద్ధంగా అభివృద్ధి పనులు

**ఎల్.బి.నగర్, మే 14 ప్రభాతవార్త :** కొత్తపేట డివిజన్‌లో ప్రణాళికబద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతామని కార్పొరేటర్ పవన్‌కుమార్ పేర్కొన్నారు. డివి జన్‌లోని రాజీవ్‌గాంధీనగర్ ఫేస్ 1,2లో కార్పొరేటర్ పర్యటించి సమస్యలను పరిశీలించారు. జిహెచ్‌ఎంసి ఆధ్వర్యంలో ఇంటెన్సివ్ శానిటేషన్, ఇంట్రాక్టన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలనీలలో ఉన్న రోడ్డు, డ్రైనేజ్ శానిటైజేషన్ తదితర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే సంబంధిత అధికారు లు ఆయా సమస్యను వివరించగా సమస్యలను పరిష్కరించే విధముగా చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ అన్నారు,

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న చైర్మన్ మాణిక్‌రెడ్డి తదితరులు

**మలక్‌పేట, మే 14 ప్రభాతవార్త :** మూసారాంబాగ్ డివిజన్ శాలివాహననగర్ లోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ దొం తుల మాణిక్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఆలయంలో పెద్ద ఎత్తున భక్తులు విచ్చేసి పూజా కార్యక్ర మాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయంలో నిత్యం పూజలతోపాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలి పారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు జంగయ్యగౌడ్, సభ్యులు వాల్మీకీ, శంకర్, దార అశోక్‌రాజు, కొండల్‌రావు, రాములు, కిష్టయ్య, శ్రీనివాస్‌యాదవ్, ముత్తినేని మల్లయ్య, అర్చకులు కాటూరి శ్రీనివాసాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా పీఠంలో ఘనంగా హనుమజ్జయంతి, బ్రహ్మోత్సవాలు

**సరూర్‌నగర్, మే 14 ప్రభాతవార్త:** మీర్‌పేట్ ప్రశాంతిహిల్స్‌లోని శ్రీ ద్వారకా మాయి సాయిబాబాపీఠంలో ఆదివారం హనుమజ్జయంతి, పీఠం 10వ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరిగాయి. ప్రథమ దత్తావతారమైన శ్రీపాద శ్రీవల్లభుల వంశంలో 34వ తరానికి చెందిన పూజ్యశ్రీ పీఠాధిపతి శ్రీ గోపాల కృష్ణానంద స్వామీజీ మంగళ శాసనములతో ఈ ఉత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా హనుమంతునికి, సాయిబాబాకు ఆకుపూజలు, సింధూర పూజ లు, ఈశ్వరాభిషేకాలు నిర్వహించిన స్వామీజీ భక్తులనుద్దేశించి అనుగ్రహ భాషణం ఆ తర్వాత ఆశీర్వచనం చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ చీఫ్ సెక్రటరీ, మాజీ ఐఎఎస్ ఆఫీసర్ జానకి ఆర్ కొండపి, భక్తులు వనం రంగయ్య, ఎస్‌పి శాస్త్రి, విమల, సూర్య నారాయణరెడ్డి, జమునారెడ్డి, విజయ సారథి, శ్రీనివాస్, లక్ష్మణాచారి, జతిన్ గోయల్, రాజీవ్ గుప్తా, మనీష్ గోయల్, శోభా నాగిరెడ్డి, జ్యోతి, పీఠం మాతాజీ మల్లాది విజయశ్రీ, లలిత్ సాయికుమార్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.